నల్లగొండ వార్త





నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 15, మే 2026 16 పేజీలు




# మాది రైతు పక్షపాతి ప్రభుత్వం

రబీలో రైతులు పండించిన చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొంటాం

ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొన్నాం

4600 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో వేశాం

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి

నల్గొండ టౌన్ మే 14, ప్రభాతవార్త: దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం చెట్ల చెన్నారం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న అనంతరం అక్కడే రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. గడచిన రెండున్నర సంవత్సరాలలో అత్యధికంగా వరి పండించిన కొనుగోలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు.





## మంత్రులు.. కలెక్టర్ల పరిశీలనల పరంపర

కొనుగోళ్లు, దిగుమతులు వేగవంతం చేయాలని ఆదేశాలు

ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లు

తూకాల్లో కొర్రీలు పెట్టొద్దు

నల్లగొండ జిల్లాలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మంత్రులు

రూ. 4,600 కోట్లు రైతుల ఖాతాల్లో జమ

ధాన్యం సేకరణ సమీక్షలో మంత్రి ఉత్తమ్

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట) : యాసంగి ధాన్యం అంచనాలకు మించి ఉత్పత్తి అయ్యింది. దొడ్డు, సన్నధాన్యం కొనుగోలుకు ప్రభుత్వము వేరువేరుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. ఈసారి ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ దిగుమతుల్లో జాప్యం జరగడంతో సమస్యలు ఏర్పడ్డాయి. ప్రతిపక్షాలు ఉమ్మడి నల్గొండ జిల్లాలో పలుచోట్ల ధాన్యము కొనుగోళ్లలో జాప్యం జరుగుతుందని కేంద్రాల్లో ధాన్యం నిల్వ ఉండటంతో అకాల వర్షాలకు తడిసిపోయి రైతుల నష్టపోతున్నారని ఆందోళనలు చేపట్టారు. మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నాయకులు హరీష్ రావు నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో పలుచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ప్రభుత్వంపై విమర్శలు చేశారు.



## ఘోర రోడ్డు ప్రమాదం

బైక్‌ని ఢీ కొట్టిన డీసీఎం లారీ..

తల్లీ కొడుకు మృతి




మిర్యాలగూడ, మే 14 ప్రభాతవార్త

డీసీఎం లారీ బైక్ ని ఢీ కొట్టిన ప్రమాదంలో బైక్ పై వెళ్తున్న తల్లీ కొడుకు మృతి చెందిన హృదయ విధారక సంఘటన గురువారం మిర్యాలగూడ మండలంలోని కిష్టపురం గ్రామ పరిధిలో జరిగింది. ఘటనకి సంబంధించి




## పల్లె వైద్యానికి నిధుల సుస్తీ

మూడేళ్లుగా నిలిచిన హెచ్డీఎఫ్ నిధులు

పిహెచ్‌సిలో వసతులు లేక రోగులకు తప్పని తిప్పలు

మరమ్మతులకు నోచుకోని వైద్య పరికరాలు

పట్టించుకోని సర్కారు

యాదాద్రి జిల్లాలో కుదేలవుతున్న గ్రామీణ వైద్యం

యాదాద్రి, జిల్లా బ్యూరో ప్రభాతవార్త: గ్రామీణ ప్రజలకు తొలి వైద్య భరోసాగా నిలవాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆర్థిక సంక్షోభంతో ఊపిరాడక తల్లడిల్లుతున్నాయి. ఒకవైపు ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను బలోపేతం చేస్తున్నామని గొప్పలు చెబుతుండగా, మరోవైపు క్షేత్రస్థాయిలో మాత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిధుల కొరతతో కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని దుస్థితికి చేరుకున్నాయి. నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో విడుదలయ్యే హెచ్‌డీఎఫ్ నిధులు గత మూడు సంవత్సరాలుగా నిలిచిపోవడంతో జిల్లాలో పల్లె వైద్య సేవలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. జిల్లాలో ప్రస్తుతం 21 ప్రాథమిక ఆరోగ్య

## మాది రైతు పక్షపాతి ప్రభుత్వం

### మొదటి పేజీ తరువాయి..

ప్రతి రైతుకు మద్దతు ధర వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ రబీలో 65 లక్షల ఎకరాలలో 140 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిందని తెలిపారు. అందులో 80 నుండి 90 లక్షలు మెట్రిక్ టన్నులు ప్రభుత్వం కొనుగోలు చేయనుందని, ధాన్యం కొనుగోలుకై 18.67 కోట్ల గన్ని బ్యాగులను పిపిసి సెంటర్లకు పంపించినట్లు మంత్రి వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రతి సెంటర్తో పాటు, మండల, నియోజకవర్గ స్థాయిలో అధికారులను నియమించామని, ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల వాహనాలను వినియోగించుకునేలా జిల్లా కలెక్టర్లకు విస్తృత అధికారాలు కల్పించామని, రాష్ట్రవ్యాప్తంగా రబీ ధాన్యం కొనుగోలుకు 8575 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంకొన్నామని, రూ.4600 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లలో జమ చేయడం జరిగిందని, రానున్న రెండు, మూడు రోజుల్లో మరో 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు పంపించడం జరుగుతుందని, అలాగే 3000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయనున్నామని చెప్పారు. మూడు లక్షల 84,000 మంది రైతుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు మంత్రి వెల్లడించారు. నల్గొండ జిల్లా కు సంబంధించి ఐదు లక్షల 46000 ఎకరాల్లో 14 లక్షల 65 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం పండిందని, ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నల్గొండ జిల్లాలో 07 లక్షల 24 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, నల్గొండ జిల్లాలోనే 456 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, కోటి 22 లక్షల గన్ని బ్యాగులు ఇచ్చామని, 53,611 మంది రైతులకు మద్దతు ధర చెల్లించి 692 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, రెండు, మూడు రోజుల్లో మరో 400 కోట్లు రైతుల ఖాతాలలో ట్రాన్స్ఫర్ చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 1000 వాహనాలను రబీ ధాన్యానికై ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు పండించిన ధాన్యాన్ని ఎంఎస్పీ చెల్లించి కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, ధాన్యం సేకరణలో పశ్చిమ బెంగాల్ కూలీలను వినియోగిస్తున్నందున అక్కడ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా హమాలీల సమస్య ఉత్పన్నమైందని, తరుగు, తాలు విషయంలో మిల్లర్లు, ట్రేడర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1800 మిల్లులు ఎంఎస్పి ఆపరేషన్లో పాల్గొంటున్నాయని, 12 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థం కలిగిన ఇంటర్మీడియట్ గోదాం సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. రబీలో రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుందని, అంతేకాక నిర్దేశించిన సమయంలో రైతుల ఖాతాలలో ధాన్యం డబ్బులు జమ చేయడం జరుగుతుందని, ట్రాన్స్పోర్ట్, హమాలి సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, ఈసారి పెద్ద ఎత్తున పంట వచ్చిందని, రైతులకు కష్టం కలగకుండా రైతుల చెంతకే వచ్చి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొంటున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. గతంలో కంటే ఈ రబీలో నల్గొండ జిల్లాలో అత్యధిక ధాన్యం పండిందని, గతంతో పోలిస్తే 30000 మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా పండినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఏర్పడిన హమాలి, ట్రాన్స్పోర్ట్ సమస్యను పరిష్కరించడం జరిగిందని, బుధవారం ఒక్కరోజే నల్గొండ జిల్లాలో 19000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, రానున్న పది రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామని తెలిపారు. ఏఎంఆర్పి కాలువల లైనింగ్ కోసం రూ. 450 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరుగుతున్నదని, ఎస్ఎల్బిసీ సొరంగం పూర్తయితే జిల్లాలో మరింత ధాన్యం దిగుబడులు పెరుగుతాయి అన్నారు. లారీలు అవసరం ఉంటే మరిన్ని వినియోగించాలని, ఆయన జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో లారీలు అవసరం ఉన్న కొనుగోలు కేంద్రాలకు ముందుగా పంపించాలని చెప్పారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు సాఫీగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్ పి శరత్చంద్ర పవార్, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిసిఓ పత్యా నాయక్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, డిఎస్ఓ వెంకటేశం, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు మంత్రుల వెంట ఉన్నారు.

## మంత్రులు.. కలెక్టర్ల పరిశీలనల పరంపర

### మొదటి పేజీ తరువాయి..

దిగుమతుల్లో ఆలస్యం జరగడం తో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సిపిఎం, సిపిఐ నాయకులు కూడా ఆందోళనలు చేశారు. రహదారులపై ధర్నాలు, రాస్తారోకో లు చేయడంతో ప్రభుత్వం స్పందించింది. ఈనెల 12న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు మంత్రులు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధాన్యం కొనుగోళ్లు, ఎగుమతులు, దిగుమతులకు సంబంధించి జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యతలను తీసుకోవాలని ఆదేశించారు. లారీలను వెంటనే కొనుగోలు కేంద్రాలకు పంపేలా ఎగుమతులు చేయించి వెంటనే దిగుమతులు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే పూర్తి బాధ్యత కలెక్టర్లే వహించాలని ముఖ్యమంత్రి పేర్కొనడంతో కలెక్టర్లంతా అలర్ట్ అయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కలెక్టర్లు రెండు రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. అదేవిధంగా రైస్ మిల్లులను కూడా తనిఖీ చేసి మిల్లర్స్ తో మాట్లాడి దిగుమతుల్లో జాప్యం చేయవద్దని ఆదేశించారు. సూర్యాపేట జిల్లాలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం సూర్యాపేట, కోదాడ, అనంతగిరి, మునగాల మండలాల్లో కొనుగోలు కేంద్రాలతో పాటు రైస్ మిల్లులను కూడా తనిఖీ చేశారు. తూకాల్లో తరుగులు తీయవద్దని, లేనిపోని కొర్రీలు పెట్టి రైతులను ఇబ్బందులు పెట్టవద్దని కలెక్టర్ సూచించారు. నల్లగొండ కలెక్టర్ చంద్రశేఖర్ కూడా జిల్లాలోని పలు రైస్ మిల్లులను, కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి నిర్వాహకులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా కలెక్టర్ ధాన్యం కొనుగోలు, ఎగుమతులు దిగుమతులకు సంబంధించి పటిష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 991 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి. ఎక్కువగా అన్న ధాన్యం ఉత్పత్తి అయింది. సన్నధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడంతో ఉత్పత్తి పెరిగింది. కొనుగోలు కేంద్రాల సంఖ్య పెరగడంతో పాటు మిల్లుల యాజమాన్యాలు దిగుమతులు చేసుకోవడానికి ఇబ్బందులు తలెత్తాయి. ధాన్యం కొనుగోలు చేసుకున్న 48 గంటల్లో పైకం రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా రాష్ట్ర మంత్రులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, లక్ష్మణ్ కుమార్ లు గురువారం నల్లగొండ జిల్లా కనగల్ మండలం చెట్ల చెన్నారం గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న అనంతరం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ యాసంగిలో 65 లక్షల ఎకరాలలో 140 లక్షల మెట్రిక్ టన్నుల వరి పంట పండించినట్లు తెలిపారు. అందులో 80 నుండి 90 లక్షల మెట్రిక్ టన్నులు ప్రభుత్వం కొనుగోలు చేసిందని ధాన్యం కొనుగోలుకై 18.67 కోట్ల గన్ని బ్యాగులను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పంపినట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్లకు విస్తృత అధికారాలు కల్పించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యాసంగి ధాన్యం కొనుగోలుకు 8575 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ఇప్పటివరకు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు 400 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రెండు మూడు రోజుల్లో మరో 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు పంపనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు మూడు లక్షల 84 వేల మంది రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు మంత్రి తెలిపారు. నల్లగొండ జిల్లాకు సంబంధించి ఐదు లక్షల 46 వేల ఎకరాల్లో 14 లక్షల 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయినట్లు ఇప్పటివరకు నల్లగొండ జిల్లాలో 7 లక్షల 24 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. 456 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని కోటి 22 లక్షల గన్ని బ్యాగులు అందజేశామని అన్నారు. 53611 మంది రైతులకు మద్దతు ధర చెల్లించి 692 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. జిల్లాలో 1000 వాహనాలను యాసంగి ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తరుగు, తాలు పేరుతో రైతుల ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1800 మిల్లులు ఎం ఎస్ పీ ఆపరేషన్ లో పాల్గొంటున్నాయని 12 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థం కలిగిన ఇంటర్మీడియట్ గోదాం సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది అని మంత్రి వెల్లడించారు. ధాన్యం సేకరణలో ట్రాన్స్పోర్ట్ భారీ కాంట్రాక్టర్లు ఇబ్బందులు పెడితే సహించేది లేదన్నారు. గురువారం ఉమ్మడి నల్లగొండ జిల్లా ధాన్యం సేకరణ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు.రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్లో నల్లగొండ జిల్లాలో అత్యధికంగా ధాన్యం పండిందని గతంతో పోలిస్తే 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా పండినట్లు తెలిపారు. ఎస్ ఎల్ బి సి సొరంగం పూర్తయితే జిల్లాలో మరింత ధాన్యం

## పల్లె వైద్యానికి నిధుల సుస్తీ

### మొదటి పేజీ తరువాయి..

కేంద్రాలు, ఒక అర్బన్ హెల్త్ సెంటర్, నాలుగు బస్తీ దవాఖానాలు, 143 సబ్ సెంటర్లు కొనసాగుతున్నాయి. వీటిలో 99 కేంద్రాలు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లుగా సేవలు అందిస్తున్నట్లు అధికార గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అదనంగా మూడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు కూడా పనిచేస్తున్నాయి. వేలాది గ్రామీణ ప్రజలకు ఇవే ప్రధాన వైద్య ఆధారాలు అయినప్పటికీ, నిధుల కొరతతో సేవలు కుంటుపడుతున్నాయి.

**అరకొరగా విడుదలైన నిధులు ఇవే..**

2021,22 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.87,500 చొప్పున, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు రూ.2.50 లక్షల చొప్పున మొత్తం సుమారు రూ.27.50 లక్షలు విడుదలయ్యాయి. ఆ తరువాత 202223లో ఒక్కో బస్తీ దవాఖానాకు రూ.75 వేల చొప్పున, జిల్లా ఏరియా ఆసుపత్రికి రూ.4.17 లక్షలు మాత్రమే విడుదల చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని వైద్య వర్గాలు ఆరోపిస్తున్నాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల కాకపోవడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనంగా మారింది.

**ఆసుపత్రుల్లో పేరుకుపోతున్న మౌలిక సమస్యలు..**

హెచ్డీఎఫ్ నిధులు ఆరోగ్య కేంద్రాల్లో చిన్నపాటి మరమ్మతులు, శుభ్రత, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధం, రోగులకు కనీస సౌకర్యాలు, వైద్య పరికరాల సంరక్షణ వంటి అవసరాలకు కీలకంగా ఉపయోగపడతాయి. అయితే నిధులు నిలిచిపోవడంతో కేంద్రాల నిర్వహణ భారంగా మారింది. పలు పిహెచ్సీల్లో ఫ్యాన్లు పనిచేయక రోగులు ఉక్కపోతలోచికిత్స పొందుతున్నారు. మరికొన్ని చోట్ల విద్యుత్ సమస్యలతో రాత్రివేళల్లో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సేవలకు ఉపయోగించే నెబ్యులైజర్లు, బీపీ యంత్రాలు, గ్లూకోమీటర్లు, స్టెరిలైజేషన్ యంత్రాలు, చిన్న ల్యాబ్ ఉపకరణాలు చెడిపోయినా మరమ్మతులు చేయించడానికి డబ్బులులేకమూలనపడుతున్నాయి. కొన్నిచోట్ల పరికరాలు పూర్తిగా తుప్పు పట్టిపోతుండగా, మరికొన్ని కేంద్రాల్లో పాత యంత్రాలతోనే వైద్య సిబ్బంది సేవలు అందించాల్సి వస్తోంది. ప్రసూతి గదుల్లో సరైన పరికరాలు లేకపోవడంతో గర్భిణీలను వెంటనే జిల్లాఆసుపత్రులకు తరలించాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరుగుదొడ్లు దయనీయ స్థితికి చేరుకోవడంతో రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. తాగునీటి సౌకర్యం లేక బాటిల్ నీళ్లపై ఆధారపడాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. వర్షాకాలంలో పాత భవనాల పైకప్పులు లీకులు ఇస్తుండటంతో వార్డుల్లోనే నీరు కారుతున్న ఘటనలుచోటు చేసుకుంటున్నాయని సమాచారం.నిధుల కొరతతో పారిశుద్య నిర్వహణ కూడా పూర్తిగా దెబ్బతింది. శుభ్రత కార్మికులకు నెలల తరబడి బిల్లులు పెండింగ్లో ఉండటంతో కొందరు విధులకు రావడం మానేస్తున్నట్లు తెలిసింది. దీంతో ఆసుపత్రుల్లో చెత్త పేరుకుపోయే కొన్నిచోట్ల ప్రజాప్రతినిధుల సహకారంతో ఫ్యాన్లు, లైట్లు, మంచినీటి సదుపాయాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం.గ్రామీణ ప్రాంతాల్లో డెంగ్యూ, వైరల్ జ్వరాలు, సీజనల్ వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పాత్ర మరింత కీలకంగా మారింది. అయితే సౌకర్యాల లేమితో రోగులను జిల్లా కేంద్ర ఆసుపత్రులకు తరలించాల్సి రావడం వల్ల ప్రజలకు అదనపు భారం పడుతోంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పేరుతో కేంద్రాలను అప్గ్రేడ్ చేసినట్లు ప్రచారం చేస్తున్న ప్రభుత్వం, వాటి నిర్వహణకు అవసరమైన నిధులు మాత్రం విడుదల చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది. బోర్డులు మార్చడం తప్ప సేవల్లో ఎలాంటి మార్పు కనిపించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం పెండింగ్ నిధుల విడుదల కోసం ప్రభుత్వానికి పలుమార్లు ప్రతిపాదనలు పంపినట్లు చెబుతున్నారు. నిధులు విడుదలైతే పల్లె వైద్య సేవలు గాడిలో పడతాయని పేర్కొంటున్నారు. మరోవైపు ప్రజాసంఘాలు, గ్రామీణ ప్రజలు మాత్రం వెంటనే హెచ్డీఎఫ్ నిధులు విడుదల చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే గ్రామీణ వైద్య వ్యవస్థ మరింత సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

### మొదటి పేజీ తరువాయి..

మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.... దామరచర్ల మండలం సాత్ తండాకి చెందిన మాలోతు సుజాత(40), తన కొడుకు చంటి (23) తో కలిసి కంటి పరీక్షల నిమిత్తం బైక్ పై మిర్యాలగూడలోని ఆసుపత్రికి వచ్చారు. వైద్య పరీక్షల అనంతరం తిరిగి బైక్ పై ఇంటికి వెళ్తుండగా మిర్యాలగూడ మండలం కిష్టపురం గ్రామ శివారులోని అన్నపూర్ణ రైస్ మిల్లు వద్దకు రాగానే నార్కెట్పల్లి అద్దంకి హైవే పై వెనుక నుంచి వేగంగా వచ్చిన డీసీఎం లారీ బైక్ ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన తల్లి సుజాత, కొడుకు చంటి అక్కడికక్కడే మృతి చెందారు. భర్త మాలోతు రామారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మయ్య పేర్కొన్నారు.

# మూడు శాఖల అధికారుల అనుమతితోనే మట్టి తరలింపు...

## నమిల పాలకవర్గ తీర్మానం.

రాజాపేట మే 14 ప్రభాతవార్త

రాజాపేట మండలంలోని రెండు గ్రామాలలో చెరువుల నుండి మట్టి తరలింపు రగడగా మారింది. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఎపిసోడ్ కు శుభం కార్డు పడలేదు. నమిల గ్రామ పరిధిలోని ఊర చెరువు నుండి మట్టి తరలించేందుకు రైతులు ప్రజలు ఏకాభిప్రాయానికి రాలేదు. దీంతో పంచాయతీ కార్యదర్శి సమక్షంలో జరిగిన నమిల గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం తీర్మానం ప్రకారం చెరువులోని మట్టి తొలగింపు అంశం జిల్లా అధికారులపై నెట్టివేసింది. చెరువులోని మట్టి తొలగించేందుకు సంబంధిత మూడు శాఖలు అయిన రెవెన్యూ, మైన్స్, ఐబి శాఖల అనుమతి అనంతరం నిర్ణయం తీసుకోనున్నట్లు తీర్మానంలో పేర్కొన్నారు. కాగా దూది వెంకటాపురం గ్రామ పరిధిలోని చెరువు నుండి మట్టిని తొలగించేందుకు గ్రామ పెద్దలు చేస్తున్న ప్రయత్నాలు కొలిక్కి రాలేదు. ఉపాధి కూలీలతో పని చేయిస్తూ తొలగించిన మట్టిని ట్రాక్టర్ల ద్వారా రైతుల పంట పొలాలకు వారం రోజులుగా తరలిస్తున్నారు. అదే సమయంలో రెండు రోజుల నుండి ఇతర ప్రాంతాలకు మట్టి తరలించేందుకు గ్రామ పాలకవర్గ ఏకగ్రీవ తీర్మానం కోసం పంచాయతీ కార్యదర్శి చేస్తున్న ప్రయత్నాలు విఫలం అవుతున్నాయి. పంచాయతీ కార్యదర్శి తెలిపిన వివరాల ప్రకారం కొందరు వార్డు సభ్యులు అందుబాటులో లేకపోవడంతో ఏకగ్రీవ తీర్మానం కాలేదని గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవం తర్వాతే తర్వాత నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. కాగా కొందరు గ్రామస్తులు రైతులు గత సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తూ అక్రమంగా మట్టి తరలించవద్దని జిల్లా కలెక్టర్ ను కోరారు. వేరే మండలానికి చెందిన ఓ మట్టి వ్యాపారి రెండు చెరువుల నుండి మట్టి తరలించేందుకు సిద్ధమవుతూ జిల్లా అధికారులను తాను మేనేజ్ చేసుకుని అనుమతులు తెచ్చుకుంటానని చెబుతూ ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టిని తొలగించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

## కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత ఉండాలి



తుర్కపల్లి, మే 14 ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత ఉండాలని, మంచి నాణ్యత ఉన్న ధాన్యానికి సరియైన గ్రేడ్ లో కొనుగోలు చేయాలని జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి అన్నారు.గురువారం తుర్కపల్లి మండల బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో చిన లక్ష్మాపురం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరుగు పేరుట రైతులకు నష్టం కలిగించే విధానాన్ని వెంటనే నిలిపివేయాలని అధికారులను కోరారు .రైతులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని నరేంద్ర మోడీ నాయకత్వంలో రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు. రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు చాంద్ పాషా, జిల్లా మీడియా కో కన్వీనర్ బానోతు శంకర్ నాయక్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్, జిల్లా యువ మోర్చా కార్యదర్శి మేకల పాండు యాదవ్, సీనియర్ నాయకులు పాముల రామచంద్రం, రైతులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం..

ఆలేరు మే 14 ప్రభాతవార్త :



ప్రభుత్వ పాడి రైతుల పెండింగ్ బిల్లుల చెల్లించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆలేరు మండలం మంతపురి గ్రామంలో సర్పంచ్ పసుల సత్తిష్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రీ ఎల్లయ్య కొరటూరి బిక్షపతి పేరవు స్వామి సంతోష్ రెడ్డి మధుసూదన్ రెడ్డి కొరుటూరి సతీష్ రవి వీరాచారి లింగం తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

తుర్కపల్లి ,మే 14 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని ఎంఈఓ మంజుషారాణి, జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ పెసరు లింగారెడ్డి, సర్పంచ్ బానోతు బుల్లి వీరన్న లు అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ల ఆధ్వర్యంలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. పాఠశాలల బలోపేతానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. అనంతరం ఎఫ్ ఆర్ ఎస్ పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో అత్యధిక రోజులు హాజరైన విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర విద్యాశాఖ తరఫున ప్రశంసా పత్రాలను అందజేశారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కూరేళ్ల నాగరాజు, ఉపసర్పంచ్ ప్రేమలత, మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

నడిగూడెం, మే 14, ప్రభాతవార్త:

మండలంలోని కరివిరాల విద్యుత్తు సబ్ స్టేషన్ 11 కె.వి చెన్నకేశవపురం ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం నేడు నిర్వహిస్తున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ గణేష్ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయము కలుగుతున్నందున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## స్నేహితుడి పై హత్యయత్నం..

మిర్యాలగూడ, మే 14 ప్రభాతవార్త

అధికారి మద్యం మత్తులో స్నేహితుల మధ్య చెలరేగిన ఘర్షణ... దాడి చేసుకునే వరకు వెళ్లడంతో తీవ్రగాయాలతో ఒకరు ప్రాణాపాయ స్థితిలో ఉన్న సంఘటన మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్ లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, పోలీసులు బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు శాంతి నగర కు చెందిన గుణగంటి పవన్, రవీందర్ నాయక్ స్నేహితులు. కొద్దిరోజుల క్రితం పోలీసుల వాహన తనిఖీలో భాగంగా వీరి సెల్ ఫోన్ లు లాక్కున్నారు. విచారణ అనంతరం ఆ ఫోన్లో తీసుకువచ్చే క్రమంలో పవన్ తన ఫోను తీసుకున్నాడు. ఈ విషయంలో స్టేషన్ లోకి వెళ్లేందుకు భయపడిన రవీందర్ తన సెల్ ఫోన్ కూడా తీసుకురావాలని పవన్ ను కోరినట్లు తెలిపారు. ఇదే విషయంపై ఇరువురు మాట మాట పెరిగి ఘర్షణకు దిగారు. ఈ క్రమంలో రవీందర్ నాయక్, అతని తల్లిదండ్రులు సోదరుడు కలిసి పవన్ పై దాడి చేసి పదునైన వస్తువుతో పొడిచి గాయపరిచారు. తీవ్ర గాయాల పాలైన అతన్ని మెరుగైన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పవన్ తండ్రి జానయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టినట్లు టూ టౌన్ సిఐ జెట్టి సోమ నరసయ్య తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 14



నార్కట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమయ్యింది. గ్రామపంచాయతీ ఎంపీడబ్ల్యూ షకీల్ సమాచారం మేరకు, గ్రామపంచాయతీ కార్యదర్శి చింతల రవికుమార్, విశ్వనాథం సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించగా, నార్కట్పల్లి పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.ఈ మృతదేహం జాతీయ రహదారి నెం. 65 వద్ద, రెడ్డయ్య ఫ్యాక్టరీ సమీపంలో, హైదరాబాద్ నుండి సూర్యాపేట వైపు వెళ్లే రహదారి పక్కన చెట్ల మధ్య కనుగొనబడింది. మృతుడు సుమారు 42 సంవత్సరాల వయస్సు గల వ్యక్తిగా అంచనా వేయబడింది. మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో ఉండి, తల భాగంలో పురుగులు పడినట్లు గమనించారు. దుర్వాసన కూడా వ్యాపిస్తున్నది. ప్రాథమికంగా మృతుడు భిక్షాటన చేసే వ్యక్తిగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని నార్కట్పల్లి ఎస్సై పి విష్ణుమూర్తి తెలిపారు.మృతుడి గుర్తింపు కోసం చర్యలు చేపడుతున్నామని,సంబంధిత సమాచారం ఉన్న వారు నార్కట్పల్లి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఆయన కోరారు. మృతదేహాన్ని గుర్తింపు కోసం ప్రభుత్వ ఆసుపత్రి, నల్గొండ మోర్చ్యూరీకి తరలించారు.

## ఎస్ ఆర్ ఎస్ పి కాల్వ వద్ద వ్యక్తి మృతి

తుంగతుర్తి . మే 14. ప్రభాతవా



మ్తండల పరిధిలోని సూర్య నాయక్ తండ గ్రామపంచాయతీ ఆవాసం గుట్ట కింది తండా ఎస్ ఆర్ ఎస్ పి కాలవ వద్ద వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం గుట్ట కింద తండా కు చెందిన గుగులోతు బిక్షం తన గ్రామం వెంట ఉన్న ఎస్సారెస్పీ కాలువ లో పడి మృతి చెందాడు. మృతుడి కుమారుడు నరేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

తుంగతుర్తి . మే 14. ప్రభాత వా

ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం బాపన్ భాయి తండా సమీపంలో చోటుచేసుకుంది .పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నీలిబండ తండా కు చెందిన భూక్య పంతులు తన కుటుంబంతో సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం మనాపురం గ్రామానికి తమ బంధువుల ఇంటికి వివాహ నిమిత్తం వచ్చారు. అక్కడ భార్యాభర్తల మధ్య గొడవజరిగింది .దీంతో భూక్య పంతులు మానాపురం నుండి తిరిగి నీలి బండ తండాకు వస్తు మార్గమధ్యంలో బాపన్ భాయ్ తండా స్టేజి సమీపంలో ఒక చెట్టుకు తన లుంగితో ఉరివేసుకుని మృతి చెందాడు. మృతుని కుమారుడు భూక్య వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.



## బీర్ల శంకర్ జన్మదిన వేడుకలు..

రాజాపేట, మే 14 ప్రభాతవార్త

కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు సర్పంచుల ఫోరం మాజీ రాష్ట్ర కార్యదర్శి, బీర్ల శంకర్ జన్మదిన వేడుకలు రాజపేట మండల కేంద్రం లో నెమిల గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధర్మ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ చౌరస్తా వద్ద గురువారం నిర్వహించారు. టపాకులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి కేక్ కటింగ్ చేసారు. అంతకుముందు మండల నాయకులు అందరు బీర్ల శంకర్ కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు . ఈ కార్యక్రమంలో నెమిల గ్రామ సర్పంచ్ ..పులి రాజు ముదిరాజ్.., ఇందిరమ్మ కమిటీ సభ్యులు జెట్ట సిద్దులు,, గుడుకుంట్ల తిరుపతి రెడ్డి,పాల్వాయి భరత్ రెడ్డి,శిల బాలమల్లయ్యా,గవ్వల నర్సింహులు, జైతరం శ్రీనివాస్ రెడ్డి,పాల్వాయి ఉపేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు,సర్పంచ్ లు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళలు పాల్గొన్నారు

# దోమలు వ్యాప్తిని నివారించాలి



**మునగాల, మే 14, ప్రభాతవార్త :**

దోమలు కుట్టకుండా దోమలు వ్యాప్తి చెందకుండా నివారించాలని సర్పంచ్ డాక్టర్ వేముల సత్యనారాయణ కోరారు. నర్సింహాపురం లో 99 రోజుల పాటు నిర్వహించే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో బాగంగా దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రతపై తగు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరు వైద్య సిబ్బంది సూచించిన విధంగా దోమల నియంత్రణ కు మలేరియా ,డెంగ్యూ వ్యాధుల భారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు పచ్చిపాల నరేష్ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు , డాక్టర్ పి. రవీందర్ ,తి. మోతిలాల్ సురేందర్ ,అమర్ కుమార్ వినోద్ , దివ్య ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సొంత ఖర్చులతో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసిన కౌన్సిలర్..

**... కోదాడ, మే 14, ప్రభాతవార్త**



:కోదాడ మున్సిపల్ 26వ వార్డు అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఆ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ నేహా నాజ్ బషీర్ భాయ్ అన్నారు. గురువారం వార్డులో వేసవిలో నీటి ఎద్దడి నివారణకు స్వంత ఖర్చులతో వాటర్ ట్యాంకర్ ను ఏర్పాటు చేసి మైనార్టీ కార్పొరేషన్ స్టేట్ వైస్ చైర్మన్ జబ్బార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఏ సమస్య ఉన్నా తమ దృష్టి కి తెస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. వార్డు లో ప్రతి ఇంటికి ఉచితంగా మంచి నీరు సరఫరా చేస్తామన్నారు. మైనార్టీ కార్పొరేషన్ స్టేట్ వైస్ చైర్మన్ జబ్బర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ లు మాట్లాడుతూ కౌన్సిలర్ నేహా నాజ్ వార్డు ప్రజల కోసం సొంత ఖర్చులతో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. వార్డు అభివృద్ధికి కి కృషి చేసి పేరు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో, డీసీఎం కాజా, ఫ్రూట్ అసోసియేషన్ అధ్యక్షులు బాబ ,చాంద్ పాషా ,ముస్తఫా, వార్డు కౌన్సిలర్ ఎస్.కె నేహా నాజ్, గన్నేమియా, ముక్తి హతహర్, శ్రీరంగం ప్రమీల, కాసర్ల రాజు, మైనార్టీ నాయకులు బాగ్దాద్, భాయిజాన్, ఘోర ,నసీర్, టిల్లు ,నిస్సార్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**కోదాడ,మే 14, ప్రభాతవార్త:**

రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ శాస్త్రవేత్తల బృందాలు ఏప్రిల్ 27 నుండి మే 23 వరకు ఖిరైతు ముంగింట్లో శాస్త్రవేత్తలుఖి కార్యక్రమం ద్వారా రైతులకు సేవలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మండల పరిధిలోని అల్వాలపురం గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ పి. రాజనీకాంత్, డాక్టర్ ఎస్. శ్రీనివాస్ నేతృత్వంలో ఖిరైతు ముంగింట్లో శాస్త్రవేత్తలుఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు వానాకాలం సీజన్‌కు ముందు రైతులు విత్తన రకాల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,రసాయన ఎరువుల మితిమీరిన వాడకం వల్ల నేల సారం తగ్గిపోతుందని, దీనివల్ల కలిగే అనర్థాలపై రైతులకు అవగాహన కల్పించారు. రసాయన పిచికారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నూతన వరి వంగడాలు, సేంద్రియ వ్యవసాయం, పంట మార్పిడిపై శిక్షణ ఇచ్చారు.

మండల వ్యవసాయ అధికారి పాలెం రజని నీటిని పొదుపుగా వాడుకుంటూ, పంటల సాగును ప్లాన్ చేసుకోవాలని, వరి కొయ్యకాలను తగల బెట్టవద్దని అవగాహన కల్పించారు. రాబోయే వానాకాలం సీజన్‌లో డిమాండ్ ఉన్న పంటలు, ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దొరకుంట గ్రామ సర్పంచ్ పాలకి సురేష్, మంగలితండ గ్రామ సర్పంచ్ బాబ్జీ నాయక్ రైతులతో మాట్లాడుతూ వ్యవసాయ



శాస్త్రవేత్తలు ఇచ్చిన సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు పాటిస్తూ సాగుఖర్చు తగ్గించుకొని అధిక దిగుబడులు పొందాలన్నారు. సుమారు 60 మంది రైతులు పాల్గొని శాస్త్రవేత్తలతో ముఖాముఖి చర్చించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మహేష్, నగేశ్, రైతులు పాల్గొన్నారు.

# కార్యాలయానికి కుర్చీల బహుకరణ



**నడిగూడెం, మే 14, ప్రభాతవార్త:**

నడిగూడెం తహసిల్దార్ కార్యాలయానికి దాత ముందుకు వచ్చి కుర్చీలను బహుకరించారు. మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన దారపునేని శ్రీనివాసరావు పది కుర్చీలను గురువారం తహసిల్దార్ సూరయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు



**నడిగూడెం, మే 14, ప్రభాతవార్త:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని వల్లాపురం గ్రామంలో గురువారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. సర్పంచ్ కేశగాని సరిత లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ వీధుల్లో చెత్తాచెదారాన్ని తొలగించారు. మురుగు కాలువలను శుభ్రం చేశారు. చేతిపంపులకు మరమ్మతులు జరిపించారు. తాగునీటి సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకున్నారు. పారిశుద్ధ్య నిర్మూలనా చర్యలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ల బలోపేతానికి కృషి చేయాలి




**మునగాల, మే 14, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరు చేయాలని కృషి చేయాలని సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ కోరారు. మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల పాటు జరిగే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో బాగంగా జరుగుతున్న విద్యా వారోత్సవాలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పుస్తకాలు యూనిఫాం షూస్ తో పాటు ఉదయం టిఫిన్ ,మద్యాహ్న భోజనం సదుపాయాలతో పాటు. పాఠశాలలో అన్ని రకాల వసతులు కల్పిస్తుందన్నారు. స్థానిక పాఠశాలలో చేర్పించి పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విధి విధానాలపై కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు. నరసింహా చారి వార్డు సభ్యులు పచ్చిపాల నరేష్ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మహిళలు పాల్గొన్నారు.




# విశ్రాంత ఉపాధ్యాయుడికి సన్మానం

**నడిగూడెం, మే 14, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ ఆర్థిక కార్యదర్శి యం.డి. ఇబ్రహీం జన్మదినోత్సవం సందర్భంగా కుటుంబ సభ్యుల సమక్షంలో ఆయన ను శాలువాతో సన్మానించి స్వీట్లు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జన్మదినం జరుపుకుంటున్న నడిగూడెం మండల పెన్షనర్లు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీ గుండు అనంత రాములు, నడిగూడెం మండల శాఖ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్, మండల కార్యదర్శి ఎల్ బాలాజీ నాయక్, మండల శాఖ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. అంజయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# హక్కులపై అవగాహన



**నడిగూడెం, మే 14, ప్రభాతవార్త:**

స్థానికంగా గురువారం స్నేహ సమ భావన సంఘం గ్రూపు సభ్యులకు పలు చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు ప్రోత్సహించవద్దని చట్టరీత్యా నేరమని సూచించారు. గ్రామాల్లో బాల్య వివాహాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. హక్కులను సద్వినియోగం చేసుకున్నప్పుడే సమాజంలో అభివృద్ధి సాధించవచ్చని అన్నారు. కిషోర బాలికల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వము సమ భావన సంఘాల సభ్యులకు కల్పిస్తున్న ఉపాధి, రుణ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎస్సై అజయ్ కుమార్, డాక్టర్ విద్యాసాగర్, ఏపిఎం దుర్గాప్రసాద్, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు కిశోర బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బడిబాట అవగాహన ర్యాలీ

**నడిగూడెం, మే 14, ప్రభాతవార్త:**




మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గురువారం బడిబాట అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలో డిజిటల్ ఉచిత విద్యాబోధన, ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన తోపాటు సౌకర్యాలు కల్పిస్తున్నందున విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలలో చేరాలని ప్రధానోపాధ్యాయుడు డర్ర ఉపేందర్ అన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్య అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులంతా తమ పిల్ల లను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంపటి రామారావు, ఉప సర్పంచ్ కొత్తపల్లి రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోహిణి హాస్పిటల్ పై రాష్ట్ర ఆరోగ్య శాఖ డైరెక్టర్ కు ఫిర్యాదు

... శ్రీకాంత్ మృతి ఘటనపై ప్రత్యేక విచారణ జరిపించాలని డిమాండ్.



**సూర్యాపేట,మే 14 (ప్రభాతవార్త)**

: జిల్లా కేంద్రంలోని రోహిణి హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటనపై తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ కు, లంబాడి విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు ధరవత్ బాలు నాయక్, గిరిజన ఉపసర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోత్ సురేష్ నాయక్ ఫిర్యాదు చేశారు.ఇటీవల జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామానికి చెందిన సాయిని శ్రీకాంత్ (23) అనారోగ్యంతో రోహిణి హాస్పిటల్‌లో చికిత్స కోసం చేరగా, వైద్యం వికటించి మృతి చెందడం తీవ్ర విషాదకరమని వారు పేర్కొన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ఆరోగ్య శాఖ అత్యంత సీరియస్‌గా స్పందించి తక్షణమే ప్రత్యేక విచారణ కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు.రోగుల ప్రాణాలతో నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రైవేట్ ఆసుపత్రులపై ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబించాలని వారు కోరారు. శ్రీకాంత్ మరణానికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని, అవసరమైతే రోహిణి హాస్పిటల్ లైసెన్స్‌ను కూడా రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ ఆసుపత్రుల పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఆరోగ్య శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మృతి పై కుటుంబ సభ్యులు హాస్పిటల్ వద్ద ఆందోళన చేయగా రెండున్నర లక్షలు నష్టపరిహారం కల్పించి, చేతులు దులుపుకున్నా విషయం తెలిసిందే. దీంతో మరుసటి రోజు నుంచి అంతా మామూలే.. యధావిధిగా హాస్పిటల్ దర్జాగా ఓపెన్ చేసి, ఓపి సేవలు మొదలు పెట్టారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు హాస్పిటల్ తనిఖీ చేసి వారి అనుమతులు రిజిస్ట్రేషన్ డాక్టర్, అర్హత గల స్టాఫ్ ఉన్నారా లేరని పరిశీలించాలని వారు కోరారు

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**పెద్దవూర మే 14 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ తరి రాము అన్నారు. గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా విద్యా వారోత్సవాలు, నాలుగో రోజు ర్యాలీ మెగా పేటియం మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారి తెలంగాణ వంటకాలు తెలంగాణ రుచులను తల్లిదండ్రులకు విద్యార్థులకు వడ్డించి ఆనందింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థులకు అర్థమైన రీతిలో విద్యా బోధనలు అందించడం జరుగుతుందని



అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పిసట్లైతే ప్రభుత్వం అందించే సదుపాయాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఉన్నారు

## ఘనంగా జర్నలిస్టుల సభ్యత్వ నమోదు

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త మే 14**

జర్నలిస్టుల సంక్షేమం,వారి హక్కుల పరిరక్షణే ధ్యేయంగా టీయూడబ్ల్యూజే.. ఐజేయు పనిచేస్తుందని జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు, గురువారం నాగార్జునసాగర్ పట్టణంలోని విజయ విహార్ పర్యాటక సంస్థ అతిధి గృహంలో టీయూడబ్ల్యూజే.. (౹ఠిగీ) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ పట్టణంలో వివిధ పత్రిక మీడియా రంగంలో పనిచేస్తున్న పలువురు జర్నలిస్టులు సభ్యత్వాన్ని తీసుకున్నారు,అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే అందరూ సభ్యత్వాలు పొంది ఉండాలని శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు, విలేకరులు క్షేత్రస్థాయిలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ వార్తలు సేకరించే వారికి భరోసా కల్పించడమే మా యూనియన్ లక్ష్యం.ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, వంటి సౌకర్యాలు అందేలా మేము నిరంతరం కృషి చేస్తాం.వృత్తిపట్ల నిబద్ధతతో పనిచేసే ప్రతి జర్నలిస్టుకు యూనియన్ సభ్యత్వం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.అలాగే వృత్తిపరమైన బాధ్యతలను నిర్వహిస్తూనే,సమాజ హితం కోసం పనిచేయాలని ఆయన కోరారు, జర్నలిస్టుల మధ్య ఐక్యత ఉంటేనే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోగలమని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో పాకాల నరసింహ,చెరుకుపల్లి రాజు,గోరంట్ల శివరాం ప్రసాద్,సంఘ నాయకులు స్థానిక విలేకరులు తదితరులు పాల్గొన్నారు

## వరి కొయ్యల దహనం వల్ల రైతుకు నష్టం

**తిరుమలగిరి సాగర్ మే 14,ప్రభాతవార్త**

: రైతులు వరి కోత అనంతరం పొలాల్లో మిగిలిపోయే వరి గడ్డిని తగలబెట్టకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు అని మండల వ్యవసాయ విస్తరణ అధికారిని గంట హర్షిత అన్నారు వరి కొయ్యల దహనం తాత్కాలికంగా పొలాన్ని శుభ్రం చేసే సులభమైన మార్గంగా కనిపించినప్పటికీ, దీని వల్ల నేల సారవంతత తగ్గడంతో పాటు రైతులకు దీర్ఘకాలిక నష్టాలు కలుగుతున్నాయని అన్నారు. గడ్డి దహనం వల్ల నేలలో ఉండే నత్రజని, భాస్వరం, పొటాషియం, గంధకం వంటి ముఖ్య పోషకాలు నశిస్తాయి. అని అదేవిధంగా నేల సారాన్ని పెంచే సూక్ష్మజీవులు, వానపాములు కూడా అధిక వేడి కారణంగా నశిస్తాయి. అన్నారు దీంతో భూమి సారం క్రమంగా తగ్గి, పంట దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడుతుంది. పోషకాలు కోల్పోవడంతో రైతులు ఎక్కువ మొత్తంలో రసాయన ఎరువులు, నీటి వనరులపై ఖర్చు చేయాల్సి వస్తోంది. అన్నారు వరుసగా వరి కొయ్యల దహనం చేయడం వల్ల భవిష్యత్తులో పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. అంతేకాకుండా గడ్డి దహనం వల్ల



గాలిలో హానికరమైన వాయువులు, పొగ విడుదలై వాయు కాలుష్యం పెరుగుతోంది. దీని ప్రభావంతో శ్వాసకోశ సమస్యలు, కళ్ల మంట, అలర్జీలు వంటి ఆరోగ్య సమస్యలు రైతులు మరియు గ్రామ ప్రజల్లో పెరుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో అగ్ని అదుపుతప్పి సమీప పొలాలు, ఆస్తులకు కూడా నష్టం కలిగించే అవకాశం ఉంది. గనుక వరి కొయ్యలను కాల్చకుండా పొలంలోనే ఉంచి స్ట్రా చాపర్ లేదా షెడ్డర్ యంత్రంతో అవశేషాలను చిన్న చిన్న ముక్కలుగా చేయాలి. అని పొలంలో నీరు పెట్టి రొటోవేటర్ తో 25 రోజులలో రెండుసార్లు దమ్ము చేస్తే వరిగడ్డి కుళ్ళి పంటకు సేంద్రీయ కర్బనం అందుతుంది. అన్నారు భూమి సారాన్ని కాపాడుతూ, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే స్థిరమైన వ్యవసాయ పద్ధతులను రైతులు అవలంబించాలని ఈ ప్రకటన ద్వారా రైతులకు విజ్ఞప్తి చేసారు

## ఇంటర్ లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**త్రిపురారం, మే 14. ప్రభాతవార్త:.**

2026 2027 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొంద గోరు అర్హులైన విద్యార్థులు ఈనెల 14 నుండి 25 లోపు తెలంగాణ మోడల్ స్కూల్ నిర్దేశత వెబ్ సై ట్ లో దరఖాస్తు చేసుకోవాలని కంప సాగర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మల్లి కంటి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మోడల్ కాలేజీలో ఎంపీసీ విభాగంలో 40, బైపీసీ విభాగంలో 40, సీఈసీ విభాగంలో 40 సీట్లు ఈ విద్యా సంవత్సరం నుండి నూతనంగా ప్రవేశపెడుతున్నప సి ఈ ( అకౌంట్స్, కామర్స్, ఎకనామిక్స్)లో 40 సీట్లకు ప్రవేశం పొందే అవకాశం ఉన్నందున ఎలాంటి ఫీజు లేకుండా, అమ్మాయిలకు వసతి గృహ సౌకర్యం ఉన ్నందున అతు ్యత్తమ ఫలిత ాలతో మెరుగైన నాణ్య మైన విద్యను అం స్తున్న తమ కళాశ ాలలో ప్రవేశం పొంద ాలన్నారు. ప్రవేశాలు పూర్తిగా ప్రతిభ ఆధారంగా జరుగుతుందని 10వ ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులు నిర్ణీత సమయంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.



## విత్తనాలపై డీలర్లతో అవగాహన సదస్సు

**తిరుమలగిరి మే 14 ప్రభాతవార్త.**



మండల వ్యవసాయ అధికారి కార్యాలయము లో మండల టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు అయిన మండల వ్యవసాయ అధికారి సి హెచ్ . నాగేశ్వర రావు తహశీల్దార్ శ్రీ బి . హరిప్రసాద్ మరియు పోలీస్ శాఖ వారు కలిసి మండలం లో డీలర్స్ కు గురువారం నాడు విత్తనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు డీలర్లకు విత్తనాలపై తగిన సలహా సూచనలు చేశారు విత్తనాలను రైతులకు నాణ్యమైనవి మాత్రమే అందించాలని మరియు వాటికి తప్పనిసరిగా బిల్లు రసీదు ఇవ్వాలని తెలియజేశారు అట్లానే ఎరువులను ఎమ్మార్పీ ధరలకు మాత్రమే విక్రయించాలని సూచించారు అధిక మొత్తంలో ఒకే రైతుకు ఎరువులు విక్రయించరాదని తెలియజేశారు ఎవరైనా నాసిర ము విత్తనాలను రైతులకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువ ధరకు ఎరువులను విక్రయిస్తే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలియ చేశారు ఈ కార్యక్రమంలో డీలర్లు తదితరులు పాల్గొన్నారు

## మోడల్ ఇంటర్ దరఖాస్తుకు తుది గడువు ఇ నెల 25

**తిరుమలగిరి మే 14 ప్రభాతవార్త.**

రాష్ట్రంలోని 194 మోడల్ స్కూళ్లలో 202627 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ఫస్టియర్‌లో చేరేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 25వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అదనపు సంచాలకుడు శ్రీనివాసాచారి తెలిపారు. పదో తరగతి మార్కుల ఆధారంగా సీట్లు ఇస్తామని, ఈ నెల 27న ఆయా పాఠశాలల్లో ఎంపికైన విద్యార్థుల జాబితా ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపులతోపాటు ఇప్పటివరకు ఉన్న ఎంఈసీ గ్రూపు స్థానంలో ఏసీఈ( అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్) గ్రూపును ప్రవేశపెడతామన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు యథాతథంగా ఎంఈసీ గ్రూపు ఉంటుందని ఆయన తెలిపారు. జూన్ 1 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని, ప్రవేశాల సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి యాంటీడ్రగ్ అఫిడవిట్(హామీపత్రం) తీసుకోవాలని ఆయన ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. అనంతార్ం మోడల్ స్కూల్ లో అడ్మిషన్స్ ఇప్పటికే ఎక్కువ సంఖ్యలో రావడం జరిగింది అని ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ తెలిపారు

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**పెద్దవూర మే 14 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ తరి రాము అన్నారు. గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా విద్యా వారోత్సవాలు, నాలుగో రోజు ర్యాలీ మెగా పేటియం మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారి తెలంగాణ వంటకాలు తెలంగాణ రుచులను తల్లిదండ్రులకు విద్యార్థులకు వడ్డించి ఆనందింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థులకు అర్థమైన రీతిలో విద్యా బోధనలు అందించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పిసట్లైతే ప్రభుత్వం అందించే సదుపాయాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఉన్నారు

## మెప్మా ఆధ్వర్యంలో ఉల్లాస్ ప్రోగ్రాం అమ్మకు అక్షరమాల కార్యక్రమం

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త మే 14**

/నాగార్జునసాగర్:పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో ఉల్లాస్ ప్రోగ్రాం అమ్మకు అక్షరమాల అనే కార్యక్రమంలో భాగంగా మెప్మా రిసోర్స్ పర్సన్స్ కు, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షులకు మరియు ఎస్ఎల్ఎఫ్ ఓబి మెంబర్స్ కు మున్సిపల్ కార్యాలయంలో గురువారం శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమ లో మున్సిపల్ కమిషనర్ ఏ.అశోక్ రెడ్డి మాట్లాడుతూ చదువు రాని వాళ్లకు చదువు చెప్పి చదవడం,రాయడం అక్షరాలను అంకెలను గుర్తించడము నేర్పే ఉల్లాస కార్యక్రమము చాలా ఉత్తమమైనదని అన్నారు. అంతే కాకుండా చదువు రాకుండా ఉండి సమస్యలతో బాధపడకుండా మహిళలకు రక్షణ కల్పించడానికి ఈ కార్యక్రమము ఎంతో బోధపడుతుందని అన్నారు. ఆత్మవిశ్వాసాన్ని మహిళా సాధికారలో భాగంగా 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు గల మహిళలకు అక్షర జ్ఞానము అందించడం అనేది చాలా ఉత్తమమైన మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి బక్కయ్య,సి. ఓ సురేష్, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలనలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

కొండమల్లేపల్లి,మే14,ప్రభాతవార్త:



పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజాప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు.కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంగన్వాడీ భావన నిర్మాణ పనులకు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు.మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.కొండమల్లేపల్లి పట్టణంలో రాజకీయాలకు అతీతంగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇస్తుందని,మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లను విజయవంతంగా లబ్దిదారులకు అందించామని తెలిపారు.రెండవ విడత,మూడవ విడత,నాల్గవ విడతలో కూడ గూడులేని ప్రతి పేదవాడికి ఇల్లు అందించే లక్ష ్యంగా ప్రతి గ్రామం, పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ఆయన పేర్కొన్నారు.స్థానిక ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ డ్రైనేజీ నిర్మాణాన్ని చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.డ్రైనేజీ పూర్తయితే వర్షాకాలంలో నీటి నిల్వలు,మురుగు సమస్యలు తగ్గి ప్రజలకు స్పష్టమైన ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.కొండమల్లేపల్లి గ్రామ ప్రజలు ఓటు వేసి గెలిపించినందుకు చరిత్రలో నిలిచేలా అభివృద్ధి పనులు చేస్తామని ఆయన అన్నారు.డ్రైనేజీ పనుల్లో నాణ్యత లోపం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్,గ్రామ సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి,మండలాధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి,దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, మాజీ ఎంపీటీసీలు,కొండమల్లేపల్లి వార్డు సభ్యులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ముస్లిం యువతి వివాహానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందజేత

మునుగోడు,మే14,ప్రభాతవార్త:



తండ్రి మరణించి పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న నిరుపేద ముస్లిం యువతి వివాహానికి అండగా నిలిచారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.మునుగోడు పట్టణానికి చెందిన షాహిదా భర్తను కోల్పోయి అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబాన్ని నెట్టు కొస్తుంది.ఎదిగొచ్చిన తన కూతురి వివాహం చేయడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతుండగా,శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కలిసి విషయం తెలపడంతో వెంటనే స్పందించిన ఆయన షాహిదా కుమార్తె వివాహానికి గాను కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.హామీ మేరకు గురువారం లక్ష రూపాయల చెక్కును మునుగోడు పట్టణ స్థానిక నాయకులు పెళ్లి కూతురుకు అందించారు.నియోజకవర్గ ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చినా తన సొంత బిడ్డలుగా బావిస్తూ చేతనైన సహాయం చేస్తూ ఆదరిస్తున్న శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని జన్మజన్మలకు గుర్తుంచుకుంటామని అన్నారు షాహిదా కుటుంబ సభ్యులు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి,మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,యువజన కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు పాల్వాయి జితేందర్ రెడ్డి,నాయకులు చెరుకు వెంకన్న, సాగర్ల లింగస్వామి,ఎండి అన్వర్,దుబ్బ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భగీరథయా...ఏదయా మీదయా....మామీద లేదయా....

మర్రిగూడ,మే14,ప్రభాతవార్త:




కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన విధానాన్ని అభాసుపాలు చేసేందుకు భగీరథ అధికారులు గ్రామాలలో తాగునీటి సమస్యతో గత రెండు మూడు నెలలుగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని సందేహం చెప్పకనే చెబుతు న్నారు.గత ప్రభుత్వ హయాంలో భగీరథ త్రాగునీటి సమస్య కనీసం ఒక్కరోజైనా కనిపించకుండా సంబంధిత అధికారులు కళ్లలో వత్తులు వేసుకుని భగీరథ త్రాగునీరులు గ్రామాలలో నీటి కుళాయిల వద్ద కనీసం గంట న్నర పైగా మహిళలకు అందించబడేవి. అయితే ఈ సంవత్సరం గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు గెలిచిన అనంతరం అడ్డు అదుపు లేకుండా కనీసం 20నిమషాల నుంచి అరగంటైనా కృష్ణా నీటిని విడుదల చేయడంలో మర్రిగూడ మండలానికి విడుదలయ్యే భగీరథ నీరు కనుచూపులోనే మాయమైపోయాయి.సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులనుగాని,భగీరథ అధికా రుల నుగాని ప్రజలు అడగబోతే నిమ్మకు నీరెత్తి నట్లు సమాధానమివ్వడం మరో కొసమెరుపు. మర్రిగూడ మండలం యరగండ్లపల్లి గ్రామంలో కనీసం రెండు నెలలకుపైగా 10రోజులు రావడం, మరో 20రోజులు త్రాగునీటి సమస్య.అంటే కృష్ణ నీరు సమస్య తీవ్రతతలెత్తుతుంది.స్థానికంగా ఉన్న సంబంధిత కిందిస్థాయి అధికారులనుగాని,పై స్థాయి అధికారులనుగాని ప్రజలు ఏదేమని అడిగిన ప్రశ్నకు పొంతనలేని సమాధానం ఇస్తున్నారు. మర్రిగూడ మండలానికి సరఫరా చేసే నాంపల్లి మండలం స్వామివారి లింగోటం (బట్లపల్లి) భగీరథ పంపు హౌస్‌లో ఉన్న ఏఈల గాని, డిఈలుగాని,ఆర్డబ్ల్యూఎస్ అధికారులుగాని పొం తన లేని సమాధానమిస్తూ కాలం వెలిబుచు తున్నారు. విధి నిర్వహణలో భాగంగా మర్రిగూడ మండలానికి ముఖ్యంగా ఎరుగండ్లపల్లి గ్రామానికి గతంలో కంటే మూడు వంతుల పైగా కృష్ణా నీరు సరఫరా చేయకపోవడం,గత నాలుగు ఐదు నెలలుగా జరుగుతున్న తంతు.గ్రామ పంచాయతీ కార్యదర్శిని,ఆర్డబ్ల్యూఎస్ అధికారులను,భగీరథ అధికారులను ప్రశ్నించి విసిగిపోయిన రోజులు ఎన్నో ఉన్నవి.తక్షణం వేసవిలో త్రాగునీటి సమస్య అనగా భగీరథ కృష్ణ నీటిని గత ప్రభుత్వ హయాంలో గంటన్నరపైగా సరఫరా అయ్యాయో అదే విధంగా గ్రామాల్లో కనీసం గంటసేపు సరఫరా చేసేందుకు భగీరథ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.మరమ్మత్తులు పేరిట త్రాగునీటి సమస్య వేసవిలో తెచ్చిన అధికారులపై గాని ప్రజాప్రతినిధులపైన గాని ఆందోళన చేపడతామని మర్రిగూడ మండలం ప్రజలు హెచ్చరికలు చేస్తున్నారు.గతంలో సరఫరా చేసిన గ్రామపంచాయతీకి సంబంధించిన నీరు కూడా అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందించకపోవడం,వేసవిలో తీవ్ర సమస్యకు దరి చేరడం కోసమేరుపు.భగీరథ అధికారులను వివరణ కోసం మర్రిగూడ ప్రభాతవార్త ఫోన్ ద్వారా ప్రయత్నిస్తే సంబంధిత అధికారులు ఫోన్ ఎత్తి కనీసం వివరణ ఇవ్వడంలో నిర్లక్ష ్యం వహించిన అధికారులపై జిల్లా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### శ్రీ రామలింగేశరుడికి ప్రత్యేక పూజలు

చండూరు,మే14,ప్రభాతవార్త:

మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం వైశాఖ అమావాస్య సందర్భంగా గణపతి పూజ, పుణ్య వాచనము ,రుద్ర అభిషేకము,రుద్ర హోమం, మృత్యుంజయ హోమం,నవగ్రహాల హోమం,నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి తెలిపారు.ఆయన వెం ట ఆప ధర్మ ఆలయ కమి టీ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి, ఆప ధర్మ ధర్మకర్తలు కురుపాటి వెంకటమ్మ ,బోయ పల్లి రాములు, జిల్లా నరసింహ,ఆలయ అర్చకులు కారవంగ నరసింహాశర్మ, తిరుపతయ్య శర్మ, శంకర్‌శర్మ, గిరిప్రసాద్ శర్మ,హరి ప్రసాద్‌శర్మలు ఉన్నారు.






### బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం



కొండమల్లేపల్లి,మే14,ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని దేవరకొండ మాజి శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.కొండమల్లెపల్లి మండలం గాజీనగర్ గ్రామంలో గురువారం జరిగిన బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో రవీంద్రకుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని,దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అన్నారు.అనంతరం గ్రామస్తులు మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్‌ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పేట రమేష్ ,రమావత్ తులిసీరామ్,బొడ్డుపల్లి కృష్ణ,వడత్య బాలు,రమావత్ శంకర్,చిన్న,తదితరులు పాల్గొన్నారు.

### క్లాస్మేట్ కూతురి వివాహానికి అండగా పూర్వ విద్యార్థులు



మునుగోడు,మే14,ప్రభాతవార్త:

మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న ఎండి సహేద ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటూ కూతురు వివాహం చేస్తుంది.సమస్యను తెలుసుకున్న తోటి విద్యార్థులు తమకు వీలు అయినంత మేర మొత్తం 42603 రూపాయలు జమ చేశారు. గురువారం రోజు మునుగోడు మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సహేద కూతురి వివాహంలో కుటుంబసభ్యుల సమక్షంలో 42,603రూపాయలు అందజేసి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా పెళ్లికూతురుకు శుభాకాంక్షలు తెలిపారు.ఆపదలో మేము ఉన్నాం అంటూ ఆదుకున్న తన తోటి విద్యార్థులకు సహేద కృతజ్ఞతలు తెలిపారు..ఆపదలో పేదింటి ఆడపిల్ల వివాహానికి తమ వంతుగా సహాయం అందించడం అభినందనీయం అని,అండగా నిలిచిన పూర్వ విద్యార్థులను పలువురు ప్రశంసించారు.ఈ కార్యక్రమములో పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,బొల్లు సైదులు,ఈద ప్రవీణ్, శ్రవణ్,గాలి సైదులు,జానీబేగం, శంకరమ్మ,శ్యామల,శాంతిపాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

### భువనను అభినందించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

నాంపల్లి,మే14,ప్రభాతవార్త:



పదవ తరగతి ఫలితాలలో నాంపల్లి మండలంలో ప్రథమ ర్యాంకు సాధించిన కర్నాటి భువనను గురువారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హైదరాబాద్‌లో శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి అభినందించారు.భువన సాధించిన ఈ విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ పాఠశాల చైర్మన్ కోడి శ్రీనివాస్,పాఠశాల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు,సరికొండ వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

**చిట్యాల, మే 14, ప్రభాతవా**

కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మండల పరిషత్ సూపరింటెండెంట్ మనోహర్ కు ఈ నెల 15 వ తేదీ న వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే దేశ వ్యాప్త గ్రామీణ సమ్మె నోటీసు ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి బి జి రాంజీ లో 60 శాతం



కేంద్ర ప్రభుత్వం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని తెచ్చిన కొత్త జీవో ను రద్దు చేసి 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న పేదలందరికీ ఉపాధి హామీ పని కల్పించి ఆదుకోవాలని, పని ప్రదేశాల్లో రెండు పూటలా పోటో తీసే విధానం రద్దు చేయాలని తదితర అంశాలపై జరిపే సమ్మె కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కల్లూరి కుమార స్వామి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఐతరాజు నర్సింహా, సంఘం జిల్లా నాయకులు చెర్కు పెద్దులు, వెంకన్న, ఏపివో శ్రీలత, ఇసి వినోద్ కుమార్, టి ఏ సునీత తదితరులు పాల్గొన్నారు.

# చిన్న సహాయం కూడా ఒక కుటుంబానికి పెద్ద ఆశగా మారుతుంది..

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 14**

రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి దయనీయ స్థితిలో ఉన్న కుటుంబాన్ని దయార్థ హృదయులు ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించి కాపాడాలని ఆ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు. కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా, నార్కట్పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి డాక్టర్ కార్తీక్ గత సంవత్సరం పాము కాటుకు గురై తీవ్ర అనారోగ్యానికి లోనయ్యారు. ఆ తర్వాత ఆరోగ్య పరిస్థితి రోజురోజుకు విషమిస్తూ ప్రస్తుతం లివర్ పూర్తిగా దెబ్బతిన్న స్థితికి చేరుకుంది. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ కోసం కనీసం 50 లక్షలు ఖర్చు అవుతాయని హాస్పటల్లోని వైద్యులు చెప్తున్నారు.. ప్రతిరోజూ శరీరం నుంచి సుమారు 5 లీటర్ల వరకు నీటిని



తొలగించే పరిస్థితి ఏర్పడింది. కుటుంబ పరిస్థితి దయనీయంగా మారి వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో గ్రామ ప్రజలు, దాతలు, మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సహాయం అందించి ఒక యువకుడి ప్రాణాలను కాపాడాలని నా కుటుంబ సభ్యులు గ్రామస్తులు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. చిన్న సహాయం కూడా ఒక కుటుంబానికి పెద్ద ఆశగా మారుతుందని, మానవత్వంతో ముందుకు



రావాలి.. ప్రాణాలను కాపాడాలి అని స్థానికులు యువత పిలుపునిచ్చారు. మన సహాయం ఒక ప్రాణాన్ని నిలబెట్టగలదు కావున వారికి ఆర్థిక సహాయం అందించదలచిన దాతలు ఫోనపే / జి పే .. ..9640114656 పేరు: కార్తీక్ ఆగవరపు బ్యాంకు అకౌంట్ ఐడిబిఐ బ్యాంకు అకౌంట్ నెంబర్ :163910400001885 పై స్పందించాలని కోరారు.

# నీట్ పేపర్ లీకేజీపై యూత్ కాంగ్రెస్ నిరసన

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 14**

నీట్ పేపర్ లీకేజీ తో విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిన నేపథ్యంలో తరచూ జరుగుతున్న పరీక్ష పేపర్ల లీకేజీలపై నిరసన వ్యక్తం చేస్తూ గురువారం నార్కట్ పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా పృధ్వీరాజ్ ఆధ్వర్యంలో నార్కట్ పల్లి పట్టంలోని బస్టాండ్ ఆవరణలో నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ ఆందోళన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్నీ నిరసిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పృధ్వీరాజ్ మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీకేజీతో 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని, మోడీ పాలనలో వరుస పేపర్ లీకులు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వంలో గత పదేళ్లలో 89 పేపర్ లీకులు కాగా, 48 సార్లు మళ్లీ పరీక్షలు నిర్వహించడం సిగ్గుచేటని, విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న ఈ మోడీ ప్రభుత్వం దేశ ప్రజానికానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా



ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ తిరుగు రవి యాదవ్, నార్కట్ పల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు పులిజాల యుగంధర్, బోడ పరమేష్ ,సుక్క శంకర్, చిట్టిమల్ల గణేష్, మక్కా రాజు, సోమనబోయిన పరమేష్ సయ్యద్ జాన్ బండి మహేష్ అల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో తక్షణమే నూతన నియామకాలు చేపట్టాలి

**కట్టంగూర్, మే 14, ప్రభాతవార్త,**

తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం ఐఎన్టియుసి 327 ఆధ్వర్యంలో కట్టంగూర్ సెక్షన్ పరిధిలో మే డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యుత్ కార్యాలయ ప్రాంగణంలో సంఘం నాయకులు కార్మిక జెండాను ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంపెనీ జాయింట్ సెక్రటరీ ఎండి అబ్బాస్ అలీ, నల్గొండ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, డివిజన్ కార్యదర్శి జి. పాండులు విచ్చేసారు. వారు మాట్లాడుతూ కార్మిక లోకమంతా ఏకతాటిపై ఉండి తమ హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపుని చ్చారు. ముఖ్యంగా విద్యుత్ సంస్థల్లో శ్రమ దోపిడీకి గురవు తున్న ఆర్టిజన్లకు మరియు పీస్ రేటు కార్మికులకు న్యాయం జరిగే వరకు ఐ ఎన్టియుసి అండగా ఉంటుందని వారు హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉండటం వల్ల ప్రస్తుత కార్మికులపై పని భారం పెరిగి, వారు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కొత్త రిక్రూట్మెంట్ చేపట్టాలని యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా



డిమాండ్ చేశారు. ఈ వేడుకల్లో సెక్షన్ లీడర్లు పూసాజు రవికుమార్, గోశిక ఉమాపతి, అన్నెబోయిన నగేష్, సురపల్లి నవీన్, పాల్వాయి వెంకట్ రెడ్డి, బొబ్బిలి శివ, జిల్లా ఉపేందర్, బిల్ లీడర్స్ పర్వతం కిరణ్ కుమార్, పసునూరి సైదులు, కంచర్ల విష్ణు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చిట్యాల, మే 14, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చిట్యాలలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామన్నపేట మండలం ఇస్కిల్ల గ్రామానికి చెందిన పిన్నోజు ఉపేంద్ర చారి (49) చిట్యాల లో జరిగిన బంధువుల వివాహానికి హాజరై నల్గొండకు వెళ్తుండగా సృజన థియేటర్ వద్ద తాను నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ కు ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలు అయ్యాయి. వెంకటాచారి అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని భార్య రామేశ్వరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.




# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో సహపంక్తి భోజనం



**శాలిగౌరారం, ప్రభాతవార్త, మే 14**

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, పిల్లలందరిని తల్లిదండ్రులందరూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మాదారం కలాన్ సర్పంచ్ తోటకూరి పరుశురాం అన్నారు. మండల పరిధిలోని మాదారం కలాన్ గ్రామపంచాయతీలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా ర్యాలీ నిర్వహించి . అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలను ప్రైవేట్ స్కూలుకు పంపించొద్దని ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పుస్తకాలు, , నోటు పుస్తకాలు, యూనిఫాం ఉదయం స్నాక్స్, మధ్యాహ్నం సన్న బియ్యంతో భోజనం ఉంటుందని వివరించారు. అనంతరం విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు, ఇందనూరి శ్రీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల్లో పిల్లలను చేర్పించండి



**శాలిగౌరారం, ప్రభాతవార్త, మే 14**

బడి ఈడు పిల్లలందరిని తల్లిదండ్రులందరూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని బండమీదిగూడెం సర్పంచ్ అన్నెబోయిన పుష్పసుధాకర్ అన్నారు. మండల పరిధిలోని బండమీది గూడెం గ్రామపంచాయతీలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ పుష్ప ,సుధాకర్ మాట్లాడుతూ పిల్లలను ప్రైవేట్ స్కూలుకు పంపించొద్దని ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం ఉదయం స్నాక్స్, మధ్యాహ్నం సన్న బియ్యంతో భోజనం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి మాస కల్యాణం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 14**

ప్రసిద్ధ హరి హర క్షేత్రంగోపలాయపల్లి శ్రీశ్రీ వారి జాల వేణుగోపాల స్వామి, శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మాస శివరాత్రి సందర్భంగా శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి మాస కల్యాణ మహోత్సవ ఈ నెల 15న, సోమవారం 18న రోహిణి నక్షత్రం పురస్కరించుకొని శ్రీవారి జాలి వేణుగోపాలస్వామి వారి మహామండపంలో సుదర్శన హోమం నిర్వహిస్తున్నామని ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దంపతులు, కార్యనిర్వహణ అధికారి చిట్టెడి వెంకట్ రెడ్డి తెలిపారు. భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అన్న ప్రసాద వితరణ ఉంటుందని భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని వారు తెలిపారు.

# చెట్ల చెన్నారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మంత్రులు

**కనగల్ మే 14, ప్రభాత వార్త:**

కనగల్ మండలం చెట్ల చెన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిశీలించి రైతులతో వారి సమస్యలను చర్చించారు. అనంతరం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం, కొనుగోలు చేసి మిల్లుకు పంపినవి, ఇంకా ఎంత ధాన్యం ఉన్నది, ఎన్ని రోజుల్లో పూర్తి ధాన్యం కొనుగోలు చేస్తారని అధికారులను మంత్రులు ఆరా తీశారు. కొనుగోళ్లలో వేగం పెంచి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, సేకరించిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని అందుకు అనుగుణంగా లారీల సంఖ్య పెంచాలని మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారి కామెంట్స్ గతం కంటే ధాన్యం ఉత్పత్తి పెరిగిందని కొంత హమాలీ సమస్య కూడా ఉండేనని కొన్న ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించేలా ఏర్పాట్లు చేశామని ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్ తర్వాత 10రోజుల్లో ప్రక్రియ పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించామని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు సెంటర్ నుండి కొన్న ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా లారీల సంఖ్య పెంచాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి గింజ వరకు మా ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని రైతుల సంక్షేమానికి శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. శ్రీరామ్ సాగర్, నాగార్జున సాగర్, శ్రీశైలం లాంటి ప్రాజెక్టులు



కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమని, రైతుల కోసం సాగునీటి ప్రాజెక్టులు కట్టిన ఫలితంగా ధాన్యం సాగు పెరిగిందని, కొంతమంది తెలంగాణను ఎగతాళి చేశారని, కరెంట్ తీగల మీద బట్టలు అరేసుకుంటారు అని చులకనగా మాట్లాడారని నేడు తెలంగాణ రాష్ట్రం వరి ధాన్యం ఉత్పత్తిలో నంబర్ వన్ గా నిలిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని విధాలా అండగా ఉంటూ ముందుకు వెళ్తున్నామని, క్షేత్ర స్థాయిలో ఉన్న కొన్ని సమస్యలు ఒక్కొక్కటిగా అధిగమిస్తూ రైతు శ్రేయస్సు కోసం పనిచేస్తున్నామని మా ప్రభుత్వాన్ని విమర్శించే వారు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. ఎస్ ఎల్ బి సి త్వరగా పూర్తి చేసి త్వరలో మరింత భూమి సాగులోకి వచ్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, తదితరులు ఉన్నారు.

# రైతులు ఇబ్బందులు పడకుండా సహకరించాలి

**రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



**నల్గొండ ,ప్రతినిధి ,ప్రభాతవార్త, మే 14 .**

గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ సమీక్షలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా 67 దాన్యం సేకరణ పూర్తయినట్లు తెలిపారు. ఈ రబీలో దాన్యం ఎక్కువగా పండిన దృష్ట్యా ధాన్యం ఒకేసారి మార్కెట్ కు రావడం వల్ల లారీలు, హమాలీ తదితర సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. యాసంగి సీజన్లో గాలి దుమారం ఎక్కువగా ఉంటుందని, దానివల్ల రైతులు ఇబ్బంది పడేందుకు అవకాశం ఉందని అన్నారు. గత సీజన్లో కొన్న దాన్యం గోదాములలో ఉండటం వల్ల ప్రస్తుత ధాన్యాన్ని నిలువ ఉంచుకునేందుకు స్థల భావం వల్ల మిల్లర్లకు ఇబ్బందిగా ఉందని, అయినప్పటికీ ఎన్ని ఇబ్బందులు వచ్చినా మిల్లర్లు కూడా రైతులను కాపాడాల్సిన అవసరం ఉంది, ఈ విషయంలో పూర్తిగా ప్రభుత్వానికి సహకరించాలని, మిల్లుల వద్ద ధాన్యాన్ని దించుకోవడం వేగవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మిల్లింగ్ చార్జీలను విడుదల చేసిందని, అంతేకాక మిల్లర్ల సమస్యలను కూడా పరిష్కరించుకునేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలను వేగవంతం చేసే ఉద్దేశంతో ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను వెచ్చించి యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది . తెలంగాణలో అత్యధిక వరి ధాన్యం పండించడం రికార్డు అని తెలిపారు .దేశంలో తెలంగాణ వరి ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. 65 లక్షల ఎకరాలలో వరి విస్తీర్ణం ఉండగా, 140 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం యాసంగిలో దిగుబడి వచ్చినట్లు తెలిపారు. దాన్యం సేకరణలో రాష్ట్ర వ్యాప్తంగా 1800 మిల్లులు పాల్గొంటున్నాయని ,8575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 32 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేసి 4800 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, రాష్ట్రంలో 11500 వాహనాలు ధాన్యం కొనుగోలుకు వినియోగిస్తున్నామని చెప్పారు. ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని లారీలు హమాలీల సమస్యను పరిష్కరించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ఉన్న అన్ని రకాల లారీలు, డీసీఎంలు వాహనాలను ఇతర పనులకు వినియోగించకుండా కేవలం ధాన్యానికి వినియోగించి పది రోజుల్లో ధాన్యం ప్రక్రియ మొత్తం పూర్తిచేసేలా చూడాలన్నారు. అలాగే హమాలీల సమస్యను కూడా అధిగమించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, స్థానికంగా కూలీలు దొరికినట్లయితే వారిని కూడా హమాలీలుగా వినియోగించుకోవాలని చెప్పారు. తెలంగాణలో రైతు



పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుందని, అందువల్ల ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. తడిచిన ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపించాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. ట్రాన్స్పోర్ట్ లారీలు ఎవరైనా ధాన్యం అన్లోడింగ్ ,షిఫ్టింగ్ విషయంలో ఇబ్బంది పెడితే బ్లాక్ లిస్ట్ లో ఉంచాలన్నారు. అన్ని రకాల లారీలు, వాహనాలను 10 రోజులు ధాన్యం రవాణాకు వినియోగిస్తే త్వరగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు పంపించవచ్చని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖ మంత్రి ,జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఒక సమయాన్ని నిర్దేశించుకుని ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, ధాన్యం సేకరణలో సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని, ట్రాన్స్పోర్టు వాహనాల సమస్యను పరిష్కరించేందుకు లారీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ నుండి సహకారం తీసుకోవాలని, ఈ రబీలో పెద్ద ఎత్తున ధాన్యం పండినందున అధికంగా ఇబ్బందులు ఉన్న దృష్ట్యా కొనుగోలులో జాప్యం జరిగినట్లు తెలిపారు . రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వమే కొంటున్నదని తెలిపారు. ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తూ ఇటు రైతులకు, అటు ప్రజలకు ఉపయోగపడుతున్నదని, రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను అప్పుగా తెచ్చి దాన్యం సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ధాన్యం సేకరణ త్వర త్వరగా పూర్తి అయ్యేందుకు ప్రతి మిల్లుకు ఒక అధికారిని కేటాయించాలని, ఈ నెల 25 లోగా ధాన్యం సేకరణ అన్ని కొనుగోలు కేంద్రాలలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్నం పెట్టే రైతన్నకు అదనంగా రెండు గంటలైనా పనిచేయాలని అధికారులతో కోరారు. నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ లు ఆయా జిల్లాల వారీగా ధాన్యం సేకరణ వివరాలను సమావేశానికి తెలియజేశారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ,దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, కోటిరెడ్డి, శంకర్ నాయక్,డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,నల్గొండ నగర కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, రైతు కమిషన్ సభ్యులు,మూడు జిల్లాల ఎస్ పి లు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు ,మున్సిపల్ చైర్మన్లు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు

# ఎన్ జి కళాశాలలో మెగా మెడికల్ క్యాంప్

**నల్గొండ టౌన్ మే 14, ప్రభాత వార్త:**

నల్గొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన విద్యా వారోత్సవాలలో ఉచిత వైద్య శిబిరం, పేరెంట్స్ టీచర్ మీటింగ్, ప్రయోగశాలల సందర్శన, పూర్వ విద్యార్థి సమ్మేళనం ఘనంగా జరిగాయి. విద్యార్థులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల కోసం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులు డా. జయంత్, శివాజీ, ఇమ్రాన్, నౌషిన్ బృందం మధుమేహ వ్యాధి, బ్లడ్ ప్రెజర్ తదితర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కళాశాలలో చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు హాజరై తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కళాశాల అభివృద్ధిలో తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాలలోని ప్రయోగశాలలను సందర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పూర్వ విద్యార్థుల కోసం కళాశాలలోని అధునాతన సైన్స్, కంప్యూటర్ ప్రయోగశాలలను సందర్శించే అవకాశం కల్పించారు. కళాశాలలో అందుబాటులో ఉన్న వసతులు, సాంకేతికతను చూసి వారు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల విద్యా ప్రగతిని సమీక్షించేందుకు నిర్వహించిన తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశంలో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధ్యాపకులు విద్యార్థుల హాజరు, క్రమశిక్షణ మరియు పరీక్షల ఫలితాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, సమాజానికి మరియు కళాశాలకు మధ్య వారధిలా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమన్వయకర్త డా . పరంగి రవి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ .ప్రొఫెసర్ అంతటి శ్రీనివాసులు, అకాడమిక్ కోఆర్డినేటర్ బత్తిని నాగరాజు, పరీక్షల నియంత్రణాధికారి డా. డి. మునిస్వామి, రాజనీతిశాస్త్ర విభాగ అధ్యక్షులు డా. ఆదె మల్లేశం, తెలుగుశాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్ వివిధ విభాగాల అధ్యక్షులు డా. భట్టు కిరీటం, డా. అనిల్ బొజ్జ, డా. ఎం. శ్రీనివాసరెడ్డి, లెఫ్టినెంట్ సుధాకర్, ఎన్. కోటయ్య, సూపరింటెండెంట్ కోటేశ్వరరావు రావు ఇతర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కోటి 20 లక్షల సీసీ రోడ్డు నిర్మాణం కు శంకుస్థాపన అభివృద్ధి పనులకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.

**దేవరకొండ, మే 14, ప్రభాత వార్త**

: దేవరకొండ పట్టణలోని 3వ వార్డులో ఎన్ హెచ్ 167 నుండి



గాజీనగర్ బిటీ రోడ్డు వరకు నగరాభివృద్ధి నిధుల నుండి కోటి 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి పనులకు, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం లేకుండా అధికారులు పరిశీలించాలని, లోపం ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నీట్ పేపర్ లీకేజీ పై నిరసన తెలిపిన యువజన కాంగ్రెస్ నాయకులు

**రామన్నపేట, మే14 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో నీట్ పేపర్ లీకేజ్ అయిందని ఆరోపిస్తూ మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సుభాష్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భట్ట సంతోష్ కుమార్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్ కి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పేపర్ లీకేజీ తో 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిపోయిందని, మోడీ పాలనలో వరుస పేపర్ లీకులు జరుగుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వహిస్తుండడంతో ఈ ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. గత పది ఏళ్ల మోడీ ప్రభుత్వ కాలంలో 89 పేపర్లు లీకులు కాగా 48 సార్లు రాసిన పరీక్షలు మళ్ళీ రాయాల్సి వచ్చింది అని, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న



మోడీ ప్రభుత్వం దేశ ప్రజానీకానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, కోట సుధాకర్, కేశవదాసు వెంకటేష్, బొడ్డు సురేందర్రావు, ఏటెల్లి పరమేష్, చల్ల సత్యప్రకాష్, బండా లింగస్వామి, ఇనాయకుల్లా బేగ్, గుండాల సతీష్, పెరుమాళ్ళ నవీన్, తెల్లా శేఖర్, మహిళా కాంగ్రెస్ భైరబోయిన శోభ, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కల్లూరి శివ, కందగట్ల రాహుల్, నాయకులు పల్లపు రవి, జువ్వాది శ్రీకాంత్, కన్నెబోయిన రవీందర్, సింగరాజు యశ్వంత్, అజాద్, కందుల మణి, నల్లబాల శరత్, సుర్వి మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి**

**బీబీనగర్, మే 14 ప్రభాతవార్త:**

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలో భట్టుగూడెం గ్రామం లో ఏర్పాటుచేసి దాన్యం కొనుగోలు కేంద్రంను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల ధాన్యాన్ని కాంటావేయడంలో నిర్లక్ష్యం పై ఇస్తున్నారని అన్నారు. తరుగు పేరుతో రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి, జిల్లా కిసాన్



మోర్చా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కాలభైరవ, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శులు కాసుల శ్రీకాంత్ గౌడ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రాసాల వెంకటేష్, బానోత్ బుచ్చా నాయక్, ధర్మారెడ్డి, పెద్ద అశోక్, ఎలసాని శ్రీకాంత్ యాదవ్,సన సురేష్,నర్రే విజయ్ తదితరులు పాల్గొన్నారు

# రైతుల పొట్ట కొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**పక్కీర్ రాజేందర్ రెడ్డి**

**బొమ్మలరామారం మే 14 ప్రభాతవార్త**

: రైతులను పుట్టపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని యాదాద్రి భువనగిరి జిల్లా కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పక్కీర్ రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం ధాన్యం కొనుగోలు కేంద్ర లను ఆయన పరిశీలించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కేంద్రం నుండి ఒక క్వింటాల్ కి 2461 కొంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలనలో ఒక క్వింటాకు మద్దతు ధర 1200 రూపాయలు ఇస్తే నేడు దాన్ని డబుల్ చేశామని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు పక్రియలో స్థానిక శాసనసభ్యులు రైతుల గోస వినకుండా రైస్ మిల్లర్లతో కుమ్మకై రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నానని ఆయన మండిపడ్డారు. రైతు పండించిన ఏ గ్రేడ్ వరి ధాన్యాన్ని కావాలనే బి గ్రేడ్ ధాన్యాన్ని గా పరిగణించి కొంటున్నారని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రైస్ మిల్లర్ తో కుమ్మక్కై రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. పైసలే తప్ప రైతుల గోస వినడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ లో డిక్లరేషన్ చేసిన హామీలు ఏ ఒక్కటి సాధించలేదని నెరవేర్చలేదని అన్నారు. రైతుబంధుకు రామ్ రామ్ చెప్పి రైతుల మోసం చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. రుణమాఫీ కూడా అంతంత మాత్రమే చేసి రాష్ట్రవ్యాప్తంగా 30 నుండి 40 శాతం వరకే రుణమాఫీ జరిగిందని వందకు వందశాతం జరగలేదని జరిగిందని కాంగ్రెస్



నాయకులు అనుకుంటే చర్చకు ఎక్కడికైనా సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. రైతు తన పండించిన ప్రతి గింజలు కొంటామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నుండి ఏ గ్రేడ్ గా ఉన్న ధాన్యాన్ని బి గ్రేడ్ ధాన్యంగా గుర్తించడం తగదన్నారు. పండించే రైతు కోసపెడితే ఏ ప్రభుత్వానికైనా మనుగడమనుగడ సాగదని హెచ్చరించారు. వెంటనే ధాన్యం కేంద్రంలో ఉన్నటువంటి ధాన్యాన్ని సక్రమంగా ప్రభుత్వం కొనాలని రైస్ మిల్లర్ల అక్రమాలను అరికట్టాలని వెంటనే ధాన్యం కొనుగోలు చేసి వారి ఖాతాలో నగదును జమ చేయాలని ఆయన అన్నారు... ఈ కార్యక్రమంలో సెక్రటరీ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ చిమ్ముల రవీందర్ రెడ్డి. బీజేవైఎం నాయకులు ముక్కార్ల గణేష్ యాదవ్. బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లబోయిన భాస్కర్. బొమ్మ పాండు. పరిదా మహేష్. షాదంబాను. రసాల బాలరాజు యాదవ్. చెవ్వ గణేష్. మహేష్ యాదవ్. సోలిపేట జాంగిర్లు. తదితరులు పాల్గొన్నారు.

# పంట పండించే కష్టం కంటే పంటను అమ్ముకునే కష్టమే అధికంగా ఉంది

**వలిగొండ మే 14 ప్రభాతవార్త :**

పంట పండించడానికి పడే కష్టం కంటే పంటను అమ్ముకునే కష్టం అధికంగా ఉందని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడి రైతు సమస్యలు తెలుసుకొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు కాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి అనేక కష్టాలు పడవలసిన పరిస్థితి నెలకొందని అన్నారు. భువనగిరి నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ఎక్కడ పోసిన దాన్యం రాశులు అక్కడే ఉండిపోయాయని, ధాన్యం కొనుగోళ్లలో రైస్ మిల్లర్లు అధికారులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్తాకు రెండు కిలోలు అదనంగా జోకుతూ రైతులను నట్టేట ముంచుతున్నారని, రైస్ మిల్లర్లు దిగుమతి చేసుకోకపోవడంతో లారీ యజమానులు లారీలు పంపడానికి వెనుకన్న వేస్తున్నారని అందుకు స్థానిక శాసనసభ్యులు వెంటనే స్పందించి నియోజకవర్గంలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దాన్యం కొనుగోలను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని సూచించారు. నెల రోజులు గడిచిన ధాన్యం కొనుగోలు కాకుండా వానాకాలం సీజన్ రావడంతో రైతులు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని,వెంటనే స్పందించకుంటే రైతులతో మమేకమై ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి మొగిళ్ల శ్రీనివాస్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ సుర కంటి వెంకట్ రెడ్డి, బలుగూరి నరేష్, బొల్లు కృష్ణ, నారి మల్లేశం, మొగిలి పాక రమేష్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు






# మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ లో చేరికలు

**బీబీనగర్, మే 14 ప్రభాతవార్త:**



మండలంలోని జియా పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరిగంటి శ్యామ్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు గురువారం భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో తిప్పతీ మహేష్ సోమ లింగం లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సంగీతం సందీప్, మాజీ ఎంపీటీసీ యర్కల బాలకృష్ణ గౌడ్, వార్డు సభ్యులు అనిల్ గౌడ్, మునిగల్ల నవీన్, రొంపి కృష్ణ, నాయకులు దుందిగల్ల శ్రీరాములు, కవాటి వెంకటేష్, రంగా జంగయ్య, మహమ్మద్ యూసుఫ్ బేగ్, మన్నే సాయి, వరిగంటి వేణు, వరిగంటి శ్రీకాంత్, దుందిగల్ల రాకేష్ తదితరులు ఉన్నారు

# ప్రభుత్వ బడులను బలోపేతానికి కృషి చేయాలి

**రామన్నపేట, మే14 ప్రభాతవార్త**

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించి ప్రభుత్వ బడుల బలోపేతానికి సహకరించాలని సర్పంచ్ గర్దాసు విక్రమ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటగిరి శేఖర్ లు సూచించారు. మండలంలోని ఇంద్రపాలనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రారంభించిన బడిబాట కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం పలు సౌకర్యాలు కల్పిస్తుందని, ఉచిత యూనిఫారమ్ లు, నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు అందించడంతోపాటు విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారాన్ని అందజేస్తున్నట్లు వారు తెలిపారు. అలాగే ప్రభుత్వం క్రీడలకు పెద్దపీఠ వేస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థునులకు కరాటే లాంటి యుద్ధ విద్యలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం గ్రామ సర్పంచ్ విక్రమ్ సహకారంతో ఏర్పాటు చేసిన కరాటే వేసవి శిక్షణ శిబిరాన్ని ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ మమత సింగనబోయిన గణేష్ గర్దాసు బలరాం నరసింహా, పాఠశాల ఉపాధ్యాయులు నిర్మల మేరీ ,అల్వాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ లింగా చారి ప్రసన్న లక్ష్మి గీత, సైదులు, వేణు, భైరబోయిన మణి ,అరుణ, కరాటే సీనియర్ ఇన్స్ట్రక్టర్ అప్పం చెన్నకేశ్వర్, కోచ్ తెల్ల ప్రసాద్ లు పాల్గొన్నారు

# పార్టీ నిబంధనలను ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు

**ఆత్మకూరు ఎం మే 14 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తున్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నామినేట్ పదవులలో భాగంగా ఆత్మకూర్ ఎం మండల ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ పదవి గురించి పార్టీలో చర్చించకుండా పార్టీ మండల నాయకులతో సంబంధం లేకుండా తన హిస్టారీతిలో పార్టీని అభాష్పాలు చేస్తూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే క్రమశిక్షణ చర్యలు తప్పవని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఇన్చార్జి మంత్రి అట్లూరి లక్ష్మణ్ , జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య నిర్ణయం మేరకే పార్టీకి పనిచేసే నాయకులకు సమయాన్ని బట్టి కార్యకర్తలకు సముచిత గౌరవం దక్కుతుందని అన్నారు .తొందరపడి పార్టీకి ఇబ్బంది గురి చేయవద్దని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కౌకుంట్ల ఉపేందర్రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదసాని సిద్దులు గౌడ్, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ ది గోజు నరసింహ చారి, మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్,గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేష్ గౌడ్, డైరెక్టర్ నోముల వెంకటరెడ్డి, నాయకులు భావన రుషి ,లోడి మధు, మురళిపాల్గొన్నారు

## కిరాణా షాపు నిర్వాహకులపై దాడి కేసు నమోదు

**మిర్యాలగూడ, మే 14 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మండలంలోని ఊట్లపల్లి గ్రామంలో కిరాణా షాపు నిర్వాహకుడు కోటగిరి వెంకన్న పై దాడి జరగ్గ పోలీసులకు పిర్యాదు చేశాడు. మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం....ఈ నెల 13 అర్ధరాత్రి తక్కెళ్ళపహాడ్ గ్రామానికి చెందిన గుండు పవన్, గుండు మణికంఠ లు అర్ద రాత్రి కోటగిరి వెంకన్న కిరాణా షాపు వద్దకు వెళ్లి సిగరెట్లు కావాలని అడగగా, షాపు మూసివేసినట్లు తెలిపాడు. దీంతో అగ్రహించిన ఇద్దరు వాగ్వాదం పెట్టుకున్న ఇద్దరు తన మిత్రులకు ఫోన్ చేయగా వారంతా కలసి వెంకన్నని, అడ్డుకున్న అతని కొడుకుపై దాడి చేశారు. ఘటన పై కోటగిరి వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## మోదీ దిష్టి బొమ్మ దగ్ధం



**మిర్యాలగూడ, మే 14 ప్రభాతవార్త**

నీట్ ప్రశ్న పత్రం లీకేజి ఘటన నిరసిస్తూ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం ప్రధాని మోదీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నీట్ రద్దుతో దేశవ్యాప్తంగా 22 లక్షల మంది విద్యార్థిని, విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతున్నట్లు వాపోయారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మణి, షేక్ సికిందర్, నకిరెంకంటి భాస్కర్, కోదాటి అనిల్, నాగునాయక్, జాస్తి అమర్, గడగోజు అశోక్,చంటి,వినయ్, నుమాన్, విజయ్, తదితరులు పాల్గొన్నారు

## సంఘం బలోపేతానికి కృషి చేస్తా

**మత్స్య సహకార సంఘం చైర్మన్ అంజి ముదిరాజ్**

**మిర్యాలగూడ, మే 14 ప్రభాతవార్త**



మత్స్య సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తానని నూకల అంజి అన్నారు. గురువారం దామరచర్ల మత్స్య సహకార సంఘానికి జరిగిన ఎన్నికలలో చైర్మన్ గా నూకల అంజిముదిరాజ్ , ఉపాధ్యక్షులుగా బుడిగ లక్ష్మయ్య, కార్యదర్శిగా తోకల బాల సైదులు , సభ్యులుగా వాడపల్లి శ్రీరాములు ,నూకల రాము ,తోకల బాల సైదులు ,అదెమ్మ ,వెంకటమ్మలు ఎన్నిక్క య్యారు.ఈ సందర్భంగా చైర్మన్ అంజి మాట్లాడుతూ తన ప్యానల్ కు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు

## పదవ తరగతిలో ఉత్తమ మార్పులు సాధించిన విద్యార్థులకు సరస్వతి విద్యాలయం పాఠశాల సిబ్బంది సన్మానం.



**ఆత్మకూర్ ఎం మే 14 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో సరస్వతి విద్యాలయం పాఠశాలలో చదివిన ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. అత్యధిక మార్పులు పొందిన వారు పూర్వ విద్యార్థులు అవిసెట్టి దేవి లత 580, రంగ సింధూర 577, ది గోజు విష్ణు ప్రసాద్ 569, కోరే ఉషశ్రీ 565 , యాస సుధాకర్ రెడ్డి 549, తుమ్మల రుచిత 549, కే అక్షర 544, మజ్జిగ పరిసరాములు 535, బితేజశ్రీ 517 ,బండారి సింధు 515, వారికి సరస్వతి విద్యాలయం పాఠశాల యజమాన్యం 500 పైగా వచ్చిన విద్యార్థినిలకు ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువు ఒకటే మార్గమని చదివే మనకు సామాజిక కీర్తి ప్రతిష్టలు తెప్పిస్తుందని భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నరసయ్య గౌడ్, డి లలిత, ఆర్ సంతోష, ఎండి యాసిన్, కే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు



**భూదాన్ పోచంపల్లి,మే14, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య, క్రమశిక్షణ కలిగి ఉంటుందని తడక వెంకటేశ్వర్లు అన్నారు, గురువారం మున్సిపల్ కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పిల్లల బంగారు భవిష్యత్ కల్పించాలని నేను కూడా ప్రభుత్వ పాఠశాలను చదివినందుకు నాకు ఎంతో గర్వంగా ఉందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వై కృష్ణయ్య, బ్రహ్మాచారి,అలివేలు, రమాదేవి, సోమిరెడ్డి,వెంకటేశ్వర్లు,స్వర్ణలత రజిత,కృష్ణ,మల్లారెడ్డి,జోసెఫ్ వేదిక్ మాథ్స్ ఉపాధ్యాయులు మనోహర్,కుమార్ పాల్గొన్నారు

## జనగణనలో ఖచ్చితత్వం పాటించాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**



:జనగణన2027 గృహగణన కార్యక్రమంలో భాగంగా ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. గురువారం అనంతారం గ్రామంలో సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు నిర్వహిస్తున్న గృహగణన సర్వేను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.ఇంటింటికి వెళ్లి వివరాల నమోదు ప్రక్రియ, హౌస్ లిస్టింగ్ విధానం, కుటుంబాల వివరాల సేకరణ తదితర అంశాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. సర్వే నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణన-2027 అత్యంత కీలకమైన కార్యక్రమమని పేర్కొన్నారు. ఎన్యూమరేటర్లు కుటుంబాల వివరాలు నమోదు చేసే సమయంలో పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని తెలిపారు. ప్రజలు కూడా తమ కుటుంబ సభ్యుల వివరాలను సరైన విధంగా అందించి సహకరించాలని కోరారు.అధికారులు, ప్రజల సమన్వయంతో జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాలసదన్ బాలికలకు మెరుగైన వసతులు కల్పించాలి

**భువనగిరి రూరల్, మే 14 ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ న్యాయమూర్తి, సంస్థ బాధ్యతల కార్యదర్శి ఎం. ఉషశ్రీ గురువారం బోనగిరిలోని బాలసదన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా బాలసదన్‌లో నివసిస్తున్న బాలికలతో ఆమె ముఖాముఖి నిర్వహించి వారికి అందుతున్న వసతులు, సంరక్షణ, ఆహారం, విద్యా పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బాలికలకు ఆటలు, పాటలు, చిత్రలేఖనం, రంగుల చిత్రాల రూపకల్పన, వ్యాయామం, యోగా వంటి అంశాలలో శిక్షణ అందించాలని సూచించారు. బాలికల మానసిక ఉల్లాసానికి తోడ్పడే కార్యక్రమాలను తరచుగా నిర్వహించాలని, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షణ కొనసాగించాలని బాలసదన్ సిబ్బందికి సూచించారు. బాలికలు రూపొందించిన చిత్రాలను పరిశీలించిన ఉషశ్రీ వారిని అభినందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో బాలసదన్ సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు

## మిర్యాలగూడ వార్త



## కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

**మాడుగులపల్లి, మే 14 ప్రభాత వార్త**



మండల కేంద్రం లోని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం. 2026,27 విద్యా సంవత్సరానికి గాను , 6 తరగతి, ఇంటర్ ఎంపిసీ, బైపిసీ మొదటి సంవత్సరం లో,40 సీట్ల చొప్పున అడ్మిషన్లు జరుగు తన్నట్లు,పాఠశాల ఏస్ఓ ( ప్రిన్సిపాల్ ) కే. సునీత ఒక ప్రకటన లో తెలిపారు. ఆర్పన్, బీపీఎల్ కోటకు దిగువన ఉన్న విద్యార్థినిలకు ప్రాధాన్యత ఉంటుందని,పూర్తి వివరాలకు నేరుగా ఫోన్ నంబర్ 9603148525 ను, పాఠశాల లో సంప్రదించాలని తెలిపారు.

## బడి బాట కార్యక్రమం

**మాడుగులపల్లి, మే 14 ప్రభాత వార్త**



ప్రభుత్వ పాఠశాల ల బలోపేతం లక్ష్యయం గా ప్రొఫెసర్ జయ శంకర్ బడి బాట కార్యక్రమంలోభాగంగా 2026, 27 విద్యా సంవత్సరా నికి గాను,మాడుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ఎంపిడిఓ జి.వంశిదర్, మండల విద్యాధికారిని సీఎచ్ వెంకటమ్మ, గ్రామ సర్పంచ్ ఆరూరి నరేష్, ఉప సర్పంచ్ మల్లె పల్లి వెంకన్న, లతో కలసి బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ,ప్రభుత్వం అందిస్తున్న అనేక వసతులు, సౌకర్యాలతో, చక్కటి ఉపాధ్యాయులతో, మీకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే, విద్యార్థులను చేర్పించాలని తల్లి దండ్రులకు,విద్యార్థుల కు సూచించారు.వారి వెంట పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు న్నారు

## చలివేంద్రం ఏర్పాటు

**మాడుగులపల్లి, మే 14 ప్రభాత వార్త**



వేసవి తాపాన్ని తట్టుకునేందు కు, బాట సారులకు, గ్రామస్థు లకు వేసవిలో దాహం తీర్చాలనే సదుద్దేశ్యం తో, మండలంలోని కుక్కడం గ్రామంలో సర్పంచ్ ఊర ప్రసన్న రాబర్ట్ ఆధ్వర్యం లో,గురువారం మంచినీటి చలివెంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారి వెంట పంచాయతీ సెక్రటరీ బేగం,వార్డు సభ్యులుగ్రామ పెద్దలు తదితరులున్నారు

## నేడు ఎస్ సి కార్పొరేషన్ లబ్ధిదారుల ఇంటర్వ్యూలు

**త్రిపురారం, మే 14,ప్రభాతవార్త:.**

నల్గొండ జిల్లా షెడ్యూల్ కులాల సహకార సంస్థ ద్వారా 2025 2026 ఆర్థిక సంవత్సరానికి గాను స్వయం ఉపాధి రాయితీ రుణ సౌకర్యం కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి ఈనెల 16న ఉదయం 10:30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కు న్ రెడ్డి విజయ కుమారి తెలిపారు. గురువారం ఆమె ఈమెరకు ఒక ప్రకటన విడుదల చేస్తు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిర్దేశిత అంతర్జాలంలో నిర్ణీత సమయంలో మూడు కేటగిరీలకు సంబంధించిన యూనిట్లకు 163 దరఖాస్తులు రాగా వారికి క్లస్టర్ బ్యాంకులవారీగా ఇంటర్వ్యూలు నిర్వహించనున్న నందున అర్జీ దారులు సకాలంలో హాజరు కావాలన్నారు.

# సహకార సంఘాలకునామినేటెడ్ వద్దు ఎన్నికలే నిర్వహించాలి......

## రాష్ట్ర రైతు సంఘం తహసిల్దార్ కు వినతి

*నేరేడుచర్ల మే 14 ప్రభాతవార్త*

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక మండల్లనురాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ తొ భర్తీ చేయాలనె నిర్ణయాన్ని విరమించి ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం నేరేడుచర్ల తహసిల్దార్ సురగి సైదులకు వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా తెలంగాణరైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొప్పోజు సూర్యనారాయణ , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు లుమాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పాలక మండళ్లను నియమించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు , సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా ప్రతి సహకార సంఘంలో 13 మంది సభ్యుల పేర్లు పాలక పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ వ్యక్తులను అధ్యక్ష డైరెక్టర్ పదవులలో నామినేట్ చేసుకోవడానికి అన్ని ప్రాంతాలనుంచి పేర్లనుసేకరించారని ఇది రాజ్యాంగ విరుద్ధమని నామినేటెడ్ వ్యవస్థకు చట్టబద్ధత లేదని రాజ్యాంగంలో ఆర్టికల్ 243 జెడ్ హెచ్ ప్రకారం అన్ని ప్రాథమిక సహకార సంఘాలకు ఎన్నికలు తప్పనిసరి అని భారత ప్రభుత్వం గ్రామీణ సహకార రుణ వ్యవస్థను బలోపేతంచేయడానికి ప్రొఫెసర్ ఏ వైద్యనాధన్ అధ్యక్షతన ఏర్పడిన టాస్క్ ఫోర్స్ నివేదిక ప్రకారం ప్రాథమిక సహకార సంఘాలను కేవలం ప్రభుత్వ అనుబంధ సంఘాలుగా కాకుండా స్వయం ప్రతిపత్తి గల ప్రజాస్వామ్య సంస్థలుగా మార్చడానికి ప్రతిపాదించబడిందని కొన్ని ఇతర రాష్ట్రాలలో పాటు నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రాథమిక సహకార సంఘాలకు స్వయం ప్రతిపత్తి కల్పించిన విషయాన్ని పరిగణలోకి తీసుకోని అమలు చేయాలనికోరారు, రాజ్యాంగ ఆదేశాలన ప్రొఫెసర్ ఏ వైద్యనాథన్ ప్రతిపాదనను వదిలివేసి ప్రాథమిక వ్యవసాయ సంఘాలకు అధికారులతో కూడిన పర్సన్ ఇన్చార్జి కమిటీలను నియమించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో నెంబర్ 597 దారి చేసిందని ఈ జీవో కు వ్యతిరేకంగా ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు హైకోర్టులో కేసు వేశారని దాంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 597ను తనే అధికారికంగా ఉపసహరించుకున్నదని 199వ జీవోలు విడుదల చేసిందని దీనివల్ల పర్సనల్ ఇన్చార్జిల నియామకం నిలిచిపోయిందని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమేసహకారసంఘాలకు ఎన్నికలవహించాలనికోరారు, ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్షుడు కత్తి శ్రీనివాసరెడ్డి ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్షి ్మ ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ బీసీ నాయకుడు దోమకొండ మనోజ్ రైతు సంఘం నాయకులు చంద్రారెడ్డి నర్సిరెడ్డి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు




# ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించటం మనందరి బాధ్యత

*మేళ్ళచెర్వు మే 14 ప్రభాతవార్త:*

మండలములోని అన్ని గ్రామాలలో గల 24 ప్రభుత్వ పాఠశాలలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యావారోత్సవాల కార్యక్రమాలలో భాగంగా ఆచార్య జయశంకర్ బడిబాట ర్యాలీలో తల్లి దండ్రులతో జరిగిన సమావేశాలలో మండల విద్యాధికారి షేక్ ఫాతిమాబేగం మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో గ్రామాలలోని విద్యార్థులందరిని చేర్పించటం మనందరి బాధ్యత అని అన్నారు. ముఖ్యంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను చేర్పించటంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత మధ్యాహ్నభోజనం, అల్పాహారం, ఏకరూపదుస్తులు, పాఠ్యపుస్తకములు, నోటు పుస్తకములు, క్రీడాప్రాంగణములు, ఇంగ్లీష్ భోదన, 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఒక్క రూపాయ ఖర్చులేకుండా నాణ్యమైన విద్యాభోధనను అన్ని గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో పొనగండ్ల నారపరెడ్డి, గంపా అనిల్కుమార్, భూక్యా రాములు నాయక్, గంధం రంగారావు, పసుపులేటి హరిత, వల్లంగుంట రామకోటేశ్వరరావు, రాంజీ నాయక్, సుమిత్ర, లకావత్ రమేశ్, వేనేపల్లి నరసింహారావు, ఆకుల కోటేశ్వరరావు, షేక్ సకీం, దేవరం శ్రీధర్, గండు వీరస్వామి, రేతోజు బ్రహ్మచారి, వీరన్న, కాసర్ల రమేశ్, పాయిలి రమేశ్కుమార్, షేక్ షరీఫ్, బాణోతు మానిసింగ్, గుగులోతు బాలయ్య, నాగేళ్ళ నరసింహారెడ్డి, బొర్రా వీరయ్య, బాడిశ పుల్లయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, విధ్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వాయు, భూమి కాలుష్యం పెరగకుండా చర్యలు చేపట్టాలి

*హుజూర్ నగర్ టౌన్, మే 14, ప్రభాతవార్త :*

వేసంగి కోతలైన తర్వాత రైతులు వరి కొయ్యలకు నిప్పు పెట్టకుండా పర్యావరణం దెబ్బతినకుండా వాయు, భూమి కాలుష్యం నుంచి ప్రజలను కాపాడా లని ఉమ్మడి నల్లగొండ డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఎస్.కె మన్సూర్ అలీ కోరారు. గురువారం పర్యావర ణాన్ని కాపాడాలని కోరుతూ ఏ డి ఏ రవి నాయక్, ఆర్డీవో కార్యాల యం డిఏఓ సురేందర్ రెడ్డిలకు వినతి పత్రం అందించి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనులు ముగిసిన తర్వాత రైతులు వరి కొయ్యలకు పొలాల్లో నిప్పు పెట్టడం వల్ల పొలా లలోని భూసారాన్ని పెంచే మంచి సూక్ష్మజీవులు నశించడంతోపాటు తీవ్ర వాయు, భూమి కాలుష్యం పెరగడం తోపాటు పంటల దిగుబ డులపై కూడా తీవ్ర ప్రభావం చూపె డుతుందని ఎంతోమంది వ్యవసా య శాస్త్రవేత్తలు చెబుతున్న క్షేత్ర స్థాయిలో ఈ విషయంలో రైతులకు అవగాహన లేకుండా పోయిందన్నా రు. పొలాల్లో నిప్పు పెట్టడం వల్ల వ్యవసాయ మోటార్లు సైతం కాలి రైతులు నష్టపోయిన పరిస్థితులు ఎన్నో ఉన్నాయన్నారు. కొన్ని సందర్భాలు ప్రాణ నష్టం జరిగే అవకాశం కూడా ఉంది అన్నారు. వ్యవసాయ,రెవెన్యూ, పోలీస్ శాఖ ల అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామీణ ప్రాంతాల్లో రైతుల కు, కౌలు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అలాగే అనంతరం తన వినతిని జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారి జిల్లా ఎస్పీలకు మెయిల్ ద్వారా పంపిం చి వాయు కాలుష్యాన్ని, భూమి కాలుష్యాన్ని నివారించాలని కోరా రు.



# బూరుగడ్డ సింగిల్ విండో చైర్మన్ గా మేకపోతుల వెంకన్న

*హుజూర్ నగర్ రూరల్,మే14,ప్రభాతవార్త:*

మండలంలోని బూరుగడ్డ పీఏసిఎస్ చైర్మన్ గా మేకపోతుల వెంకన్న గురువారం బాధ్యతలు చేపట్టారు. సింగిల్ విండో కమిటీ పదవీకాలం 2025 ఫిబ్రవరి 14తో ముగియగా ప్రభుత్వం మొదట ఆరు నెలల పాటు పదవీకాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం 2025 ఆగస్టు 14న మరోసారి ఆరు నెలల పొడిగింపు కల్పించింది. అయితే మధ్యలోనే 2025 డిసెంబర్ 19న పాలకవర్గాన్ని రద్దు చేస్తూ అధికారులను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పలువురు చైర్మన్లు కోర్టును ఆశ్రయించగా విచారణ అనంతరం కోర్టు పాలకవర్గాన్ని కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల



మేరకు పాలకవర్గం తిరిగి బాధ్యతలు స్వీకరించారు . దీంతో మేకపోతుల వెంకన్న ఆధ్వర్యంలోని పాలకవర్గం తిరిగి బాధ్యతలు చేపట్టింది. అంతకుముందు చైర్మన్ గా పనిచేసిన దొంగరి వెంకటేశ్వర్లు ఇటీవల తెలంగాణా రాష్ట్ర పెరిక కార్పొరేషన్ కు చైర్మన్ గా నియమితులయ్యారు . దీంతో తన చైర్మన్ పదవికి రాజీనామా చేయడంతో ఉప చైర్మన్ గా ఉన్న మేకపోతుల వెంకన్న ను మిగిలిన డైరెక్టర్లు చైర్మన్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు ఈడుగంటి వెంకట సుబ్బారావు, బత్తిని గోపయ్య, అంకటి శ్యామ్ , పిల్లుట్ల వీరయ్య, రేఖా రాణి , ఇంచార్జీ సిఈవో నెమ్మాది వీరయ్య, సిబ్బంది జలగం రాము, నాగేంద్రబాబు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు .




# పాలకవీడు మండలంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రారంభం

*పాలకీడు మే,14, ప్రభాతవార్త*

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 14 వ తారీకు నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి కాటయ్య ఇంజమూరి తెలిపారు. ఈరోజు పాలకీడు మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ప్రారంభించి గ్రామంలో ఇంటింటికి తిరగడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య



అందుతుందని ఇటీవల జరిగిన ఎస్ ఎస్ సి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ విద్యార్థులకు దీటుగా సత్తాని విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మాలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తూ సౌకర్యాలను మెరుగుపరుస్తుందని అన్నారు .ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు అన్ని పోటీ పరీక్షలలో తమ సత్తా చాటుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు ఉచిత యూనిఫాం పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు కావలసిన అనేక వస్తువులను సమకూర్చడమే కాకుండా పౌష్టికాహారాన్ని మెరుగుపరుస్తూ ప్రభుత్వం విద్యా వ్యవస్థను ముందుకు తీసుకెళ్తుందని తెలియపరిచారు. పాఠశాలలో సౌకర్యాలను మెరుగుపరచడం పాటు డిజిటల్ బోధనను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇంటరాక్టివ్ ప్లాట్ ఫైయానెల్స్ సహాయంతో ఉన్నత పాఠశాలలో బోధన అత్యున్నతంగా జరుగుతుందని తెలియపరిచారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సమాజంలో ఉన్న పెద్దలు ప్రముఖులు యువకులు, రాజకీయ నాయకులు ముఖ్యంగా తల్లిదండ్రులు అందరూ కూడా తమ యొక్క సహాయ సహకారాలను అందించాలని పేర్కొన్నారు. నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వ పాఠశాలలకు ధీటుగా ఏమాత్రం తీసిపోకుండా పనిచేస్తున్నాయని తెలిపారు .అత్యున్నత హర్హతలతో శిక్షణ పొందిన సుశిక్షి తులైన ఉపాధ్యాయుల నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాల నడుస్తున్నాయని వీటిని ఆదరించి బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. పాలకీడు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి ఇంటింటికి తిరిగి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించవలసిందిగా తల్లిదండ్రులను అభ్యర్థించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఉపేందర్, శ్రీనివాసరెడ్డి, స్వప్న, రహమతున్నీసా, నరేష్, పాల్గొన్నారు. పాలకీడు మండలంలోని దేవుల తండా కల్మెట్ తండా ఎల్లాపురం, గుండెబోయినగూడెం, బొత్తల పాలెం, గ్రామాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులు అందరూ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

*మఠంపల్లి. మే 14 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్షీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్షి ్మ చెంచులక్షి ్మ సమేత శ్రీ లక్షీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి బి. జ్యోతి, అర్చకులు పద్మనా భచార్యులు, రామాచార్యులు, లక్షీ ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆలయం లో స్వామి అమ్మవార్ల కు ఘనంగా విశేష పూజలు

యాదగిరిగుట్ట మే 14 (ప్రభాత వార్త )

: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసిం హ స్వామి దేవస్థానం లో గురు వారం స్వామి అమ్మ వార్ల కు విశేష పూజలను, సేవలను, హోమాలను ఆలయ అర్చకులు నిర్వహిం చారు. ఈ సందర్భం గా స్వామి అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకించి పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికల తో శోభాయమానంగా అలంకరిం చి స్వామి అమ్మ వార్లను ప్రత్యేక పీఠంపై అధిష్టింప జేశారు. అనంతరం స్వామి అమ్మ వార్లకు నారసింహ, లక్ష్మి అష్టోత్త రాలను నిర్వ హించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ను ప్రత్యేక మైన సేవలో అధిష్టిం ప చేసి పంచ సూక్త పారాయణం చేశారు. అలాగే ఉదయం గర్భాలయంలో గరుడ, నరసింహ, సుదర్శనం, లక్ష్మీ తదితర మూలమంత్రాలతో హవనం నిర్వ



హించారు. సాయంత్రం వేళ స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరిం చి మంగళ వాయిద్యాలతో భాజ భజంత్రీలతో ఊరేగించారు. స్వామి అమ్మవార్ల సేవ కు మంగళహారతుల తో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ను ప్రధాన ఆలయం నందు అధిష్టింపజేసి నిర్వహిం చారు. స్వామి అమ్మవాళ్లను తదిష్టించిన సేవలతో ఆలయ తిరుమాడ



వీధులలో మంగళ వాయిద్యాలతో ఘనంగా ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకట చార్యులు, సురేంద్రఆ చార్యులు, శ్రీధరచార్యులు, మాధవా చార్య లు, అధికారులు ఏఈఓ శంకర్ నాయక్, సూపరిండెంట్ సురేందర్ రెడ్డి, సీతారామాచార్యులు, అర్జున్ చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల్ని చేర్పించాలని ప్రచారం

రాజాపేట మే 14 ప్రభాతవార్త

బడిబాట లో భాగంగా గురువారం సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులందరూ బడిబాట కార్యక్రమములో భాగముగా ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి చందా రమేష్ పాల్గొనగా పలుచోట్ల ప్రచారం నిర్వహించారు. సింగారంలోని ఉపాధి హామీ పథకం వద్దకు వెళ్లి పిల్లలు గానీ, మనుమళ్లు , మనమరాళ్లు ఉంటే ప్రభుత్వ పాఠశాలలో



చేర్పించాలని కోరుతూ మంచి నాణ్యతతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని ఎంఈఓ చందా రమేష్ వివరించారు . మధ్యాహ్న భోజనము, ఉచిత రెండు జతల దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు ఇస్తున్నామన్నారు . వచ్చే విద్యా సంవత్సరము అల్పాహారం కూడా అందించడం జరుగుతుందన్నారు . పదవ తరగతిలో 13 మందికి మొత్తం విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించవలసిందిగా విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులను గ్రామ ప్రజలను , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, రవీంద్రారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రమేష్ లు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.

## సరిత తిరుపతయ్యను శుభాకాంక్షలు తెలిపిన.. నవీన్

ఆలేరు, మే 14 (ప్రభాతవార్త):



హైదరాబాద్‌లో తెలంగాణ గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సరిత తిరుపతయ్యను ఆలేరు కాంగ్రెస్ మండల నాయకులు బుగ్గ నవీన్ కలిసి అభినందించారు. ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. నవీన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో గొల్ల-కురుమ సమాజానికి సముచిత గౌరవం కల్పిస్తూ గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ పదవిని సరిత తిరుపతయ్యకు అప్పగించడం అభినందనీయమన్నారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సరిత తిరుపతయ్య గొల్ల-కురుమల సమస్యల పరిష్కారానికి కృషి చేసి, గొర్రెలు-మేకల పెంపకందారుల సంక్షేమం కోసం మరింత సేవ చేయాలని కోరారు.

## బకాయిలు చెల్లించాలని ఎంపీడీవోలు కోరిన కార్యదర్శులు

,రాజాపేట, మే 14 ప్రభాతవార్త

ఎన్నికల విధుల వేతనం, గ్రామ సభల ఖర్చులు, ఇందిరమ్మ ఇళ్ల సర్వే అలవెన్సులు బకాయిలు చెల్లించవలసిందిగా ఎంపీడీవోను మండల పంచాయతీ కార్యదర్శిలు గురువారం కోరారు. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అభివృద్ధి విధులను నిబద్ధతతో పూర్తి చేసామని, వాటికి సంబంధించిన వివిధ బకాయిలు గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉండడంతో తాము ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల విధుల్లో భాగంగా రేయింబవళ్లు శ్రమించి పనిచేశామని, తమకు రావలసిన ఎన్నికల రిమ్యునరేషన్/అలవెన్సులు ఇప్పటికీ విడుదల కాలేదన్నారు. ప్రభుత్వ ఆదేశాలనుసారం గ్రామాల్లో నిర్వహించిన వివిధ గ్రామ సభల ఏర్పాట్లు, ఫోటోగ్రఫీ, ఇతర నిర్వహణ ఖర్చులను స్వయంగా భరించామని, ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా అర్హుల గుర్తింపు, క్షేత్రస్థాయి సర్వే పనులను పూర్తి చేసామన్నారు. సర్వేకు సంబంధించిన ప్రభుత్వం ప్రకటించిన డేటా ఎంట్రీ, ఫీల్డ్ విజిట్ చార్జీలు ఇంకా అందలేదన్నారు. తాము ఖర్చు చేసిన, వెచ్చించిన డబ్బులను వెంటనే అందజేసే ఆదుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శి ఈ సందర్భంగా ఎంపీడీవోను కోరారు.

## చల్లూరు లో ఇందిరమ్మ గృహప్రవేశం.

రాజాపేట మే 14 ప్రభాతవార్త



రాజాపేట మండలంలోని చల్లూరు గ్రామంలో గురువారం ఇందిరమ్మ గృహప్రవేశం ఘనంగా నిర్వహించారు. గణపురం తుకారం సువర్ణ ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమాన్ని సర్పంచ్ భీమగాని రూప బాలనర్సయ్య చేతుల మీదుగా ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొంత సుధాకర్, వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ భీమగాని రూప బాలనర్సయ్య గణపురం తుకారం, సువర్ణ దంపతులకు పట్టువస్త్రాలు అందజేసారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన

యాదగిరిగుట్ట మే 14 (ప్రభాత వార్త ):



యాదగిరిగుట్టలో లబ్ధిదారులకు కేటాయించిన ఇందిరమ్మ జిల్లా గృహప్రవేశం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన గుండ్లపల్లి సారిక సత్యం దంపతులకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పట్టు వస్త్రాలు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పేరబోయిన సత్యనారాయణ, మల్లేష్ యాదవ్. బూడిద మధు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, బరిగే రామచందర్, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు బందారపు బిక్షపతి, లు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట వార్త

## ధర్మన్న వర్ధంతి మహాసభను విజయవంతం చేయాలి

ఆలేరు, మే 14 (ప్రభాతవార్త):

ఇక్కిరి ధర్మన్న 21వ వర్ధంతి సందర్భంగా నిర్వహించనున్న ఏఐకేఎంఎస్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ నాయకులు సహదేవ్, అడివయ్య పిలుపునిచ్చారు. గురువారం ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో ఏఐకేఎంఎస్ జిల్లా మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడిన కామ్రేడ్ ఇక్కిరి ధర్మన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రైతు, కూలీల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న మే 18 న జరిగే జిల్లా మహాసభలకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అమరవీరుల స్ఫూర్తితో రైతు, కూలీల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్, గ్రామ కార్యదర్శి మారుజోడు సిద్దేశ్వర్, అరుణోదయ జిల్లా కార్యదర్శి ఎలగందుల సిద్దులు, జాలపు సుధాకర్ రెడ్డి, గజరాజ జహంగీర్, బండి ఎర్రప్ప, పరిమెల సత్యనారాయణ, దూడల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## చదువుకున్న యువతే దేశ భవిష్యత్తుకు పునాది




ఆలేరు, మే 14 (ప్రభాతవార్త):

చదువుకున్న యువతే దేశ భవిష్యత్తుకు పునాది అవుతారని ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బీజాన బాలమణి భాస్కర్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా గురువారం ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జె. రాజారాం అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మాట్లాడిన చైర్‌పర్సన్ బాలమణి భాస్కర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని కోరారు. ప్రొఫెసర్ జె. రాజారాం మాట్లాడుతూ, ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, గ్రామాల వారీగా విద్యార్థులను డిగ్రీ కళాశాలలో చేర్పించేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రముఖ సామాజికవేత్త జనగామ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేర్పించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని వార్డు సభ్యులు, సర్పంచులను కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, కౌన్సిలర్లు బోట్ల సంపత్, పాశికంటి సంపత్, పస్తం ఆంజనేయులు, సర్పంచులు జనగాం సుధారాణి, ధూపాటి లక్ష్మీ వెంకటేష్, మొగులగాని నరసయ్య, వడ్ల శోభన్ బాబు, బెదరబోయిన యాకమ్మ, ఉపసర్పంచ్ విజేందర్ రెడ్డి, గాజుల దశరథ్, నాయకులు కంతుల శంకర్, వడ్డెమన్ నరేందర్ పాల్గొన్నారు.

## అత్యధిక ఎఫ్ఆర్ఎస్‌తో మండల టాపర్‌గా కీర్తన

రాజాపేట మే 14 ప్రభాతవా



రాజపేట మండలం సింగారం ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని బొల్లు కీర్తన 189 రోజులకు గాను 124 రోజులు అత్యధిక ఎఫ్ ఆర్ ఎస్ తో మండల టాపర్గా నిలిచింది. అదేవిధంగా రాజపేట హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రామలింగా చారి 127 రోజుల కుగాను 119 రోజుల ఎఫ్ ఆర్ ఎస్ తో మొదటి స్థానంలో నిలిచారు. డీఈవో కందుల సత్యనారాయణ ఎంఈఓ చందా రమేష్ ప్రశంసించి అభినందించారు

# జనగణన ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**తిరుమలగిరి మే 14 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీ యందు జనగణన 2027 లో భాగంగా గురువారం నాడు ఎన్యుమరేషన్ ప్రారంభించారు . ఇందులో భాగంగా మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఇంటి వివరాలను హెచ్ ఎల్ ఓ యాప్ లో అప్లోడ్ చేశారు . ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ సిహెచ్.వెంకన్న లు మాట్లాడుతూ గురువారం నుండి నుండి జూన్ 9వ తేదీ వరకు ఎన్యుమరేటర్లు మున్సిపాలిటీ లోని ప్రతి ఇంటిని సందర్శించి ఆ ఇంటి వివరాలని నమోదు చేస్తారని , కావున ప్రతి ఒక్కరు ఎన్యుమరేటర్లకు సహకరించి పారదర్శకంగా వివరాలను అందించాలని కోరినారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కె. రాజు , సూపర్ వైజర్ కె. అశోక్



రెడ్డి , ఎన్యుమరేటర్ ఎం. అనితా కుమారి , వార్డు ఇంచార్జి జి. నిఖిత తదితరులు పాల్గొన్నారు

## ఆర్టికల్ 243 జెడ్ హెచ్ ప్రకారం ప్రాథమిక సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

**తిరుమలగిరి మే 14. ప్రభాతవార్త.**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పాలక మండళ్ళను నియమించడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం తిరుమలగిరి మండల ఎమ్మార్వో కు తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తీపిరాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో వినితిపత్రం అందజేశారు కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి మాట్లాడుతూ మే 14, 15 తేదీలలో నిరసన కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఏ ఐ కె ఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్ర క్యాబినెట్ ఏప్రిల్ 23, 2026 న తీసుకున్న నిర్ణయం ప్రకారం 908 సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్



పాలకమండళ్ళను నియమించాలని నిర్ణయం తీసుకుంది .దీని ప్రకారం ప్రతి సహకార సంఘం లో 13 మంది సభ్యుల పేర్లను పాలక పార్టీ కాంగ్రెస్ పార్టీ వ్యక్తులను అధ్యక్ష, డైరెక్టర్ పదవులో నామినేట్ చేసుకోవడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎల్లంల యాదగిరి, జంపాల మల్లయ్య, ఎస్ డి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

**తుంగతుర్తి. మే 14. 14. ప్రభాతవార్త.**

ప్రశ్నపత్రాల లీకేజీని ఖండిస్తూ మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కోరుకొప్పుల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను గురువారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలను అనిశ్చితిలోకి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నెట్టిందని విమర్శించారు. నీట్ ప్రశ్నపత్రాల లీకేజీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండ రాజు, యువజన కాంగ్రెస్ వివిధ మండలాల అధ్యక్షులు



సృజన్, ఎల్లేష్, పసుల అశోక్, వాలీ, జిల్లా యువజన నాయకులు సుదగాని శివ, కౌశిక్ గౌడ్, పట్టణ అధ్యక్షులు రాంబాబు, శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు అక్బర్ షేక్ , బొలక సైదులు, అక్కినపల్లి నరేష్, నవీన్, వంశీ, లింగస్వామి, సురేష్ కమటం సాయి, కొంపల్లి సాయి, అక్రమ్, మురళి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

**.తుంగతుర్తి. మే 14. ప్రభాతవార్త.**

ధాన్యం పోసి నెల రోజులుదాటినా ఇప్పటివరకు పావు వంతు ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించలేదని ధాన్యం సేకరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ లారీలు సక్రమంగా కేంద్రాలకు రాకపోవడం. లోడింగ్ చేసి పంపిన లారీ మిల్లుల వద్ద సకాలంలో దిగుమతులు చేసుకోకపోవడంతో రైతులకు ఎదురుచూపులు తప్పక ధాన్యం కల్లా ల వద్ద పడిగాపులు కాసే పరిస్థితి ఏర్పడింది. ఇది ఇలా ఉంటే ములి గే నక్క పై తాటిపండు పడ్డ చందంగా మిల్లు యజమానులు తరుగు పేరుతో తాలు పేరుతో కిలోల కొద్ది కోతలు పెడుతుండడం తో రైతు పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం లో అగమ్య గోచరంగా మారింది అని



అన్నారు. గత పదేళ్ల కెసిఆర్ పాలనలో ఎలాంటి ఇబ్బంది పడకుండా రైతు కళ్ళల్లో ఆనందంగా జీవించా మని. కాంగ్రెస్ ను నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచిందని రైతులు నెత్తి నోరు బాదుకుంటున్నారని అన్నారు. ఓ కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలార మీరు అధికారానికి వచ్చిన రెండున్నర ఏండ్లు గా రైతుకు సంబంధించిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా అమలు చేయకపోతీరని అన్నారు. రైతు భరోసా సక్రమంగా ఇవ్వ లేదని అన్నారు. రైతు బీమా రద్దు చేశారని, రుణ మాఫీ నీటి మూటలాయే, కనీసం పంట వేసుకుంటే యూరియా సరిగా ఇవ్వక ఇబ్బందుల గురి చేశారని, పండిన పంటను సరిగా కొనుగోలు చేయక పోవడం లాంటి మీ అస్తవ్యస్త మైన దివాళా కోరు విధానాలతో వ్యవసాయ. రంగం పూర్తిగా ఊబి లో కూరుకుపోయిందని అన్నారు. రైతాంగం తో పాటు సమాజం లోని అన్ని వర్గాలప్రజలను దివాళా తీయించి హాయిగా అధికారంలో కులుకుతున్నారని రైతులు ఇంత గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కానీ ఎంపీ లు కానీ ఏ ఒక్కా కేంద్రాన్నైన సందర్శించి రైతుకు భరోసా కల్పించారా అని ప్రశ్నించారు.విద్యార్థులకు సంబంధించిన నీట్ పరీక్ష పేపర్ లీక్ అవ్వడం వలన 22 లక్షల మంది విద్యార్థులు ఈరోజు భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది.12 ఏండ్ల కేంద్ర బీజేపీ పాలనలో ఇప్పటికీ నాలుగు సార్లు పేపర్ లీకేజీ వల్ల విద్యార్థులు నష్ట పోతున్న బీజేపీ ప్రభుత్వం నేరస్థుల పై ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించలేదని అన్నారు. ఇందుకు నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని. లీకేజీ లో బాధ్యులైన అందరి మీద కఠిన చర్యలు తీసుకోవాలని. నష్ట పోయిన విద్యార్థులకు కేంద్రం తగు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో నాయకులు ఉప్పల నాగమల్లు ,మాజీ సర్పంచ్ యాకు నాయక్ ,పూర్ణ నాయక్,రాములు నాయక్, నల్లబెల్లి వెంకటేష్ పాల్గొన్నారు

## సూర్యాపేట వార్త



## రైతు పక్షపాతి ప్రధాని నరేంద్ర మోడి

**తుంగతుర్తి. మే 14. ప్రభాతవార్త.**



దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ రాక ముందు 1400 రూపాయలుగా ఉన్న వరి ధాన్యం ధర, నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత నాటి నుండి నేటి వరకు 2441 రూపాయలకు వరి మద్దతు ధర అంచలంచెలుగా పెరిగిందని తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయిబాబు అన్నారు. గురువారం తుంగతుర్తిలో విలేకరులతో మాట్లాడుతూ వరి మద్దతు ధర పెంచుతూ 2.6 లక్షల కోట్లు కేటాయించడం హర్షించ తగ్గ విషయం అని, ప్రధాని నరేంద్ర మోడీ రైతు పక్షపాతి అని అనడానికి ఇది చక్కని ఉదాహరణ అని అన్నారు . వరితో పాటు, జొన్న, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, పెసలకు మద్దతు ధర పెంచడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఎరువులపైన వేల కోట్ల రూపాయల సబ్సిడీ ఇస్తుందని అని అన్నారు . ప్రధాని నరేంద్ర మోడీ తోనే దేశంలో రైతు రాజ్యం సాధ్యమని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జాప్యం కి రాష్ట్ర ప్రభుత్వమే కారణం అన్నారు .కల్లాలలోని వడ్లను వెంటనే కాంటాలు వేసి తరలించాలని అన్నారు

## గ్రంథాలయంలో పండుగ వాతావరణం



**తుంగతుర్తి . మే 14 ప్రభాతవార్త.**

కేంద్రంలోని గ్రంథాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలలో భాగంగా గురువారం గ్రంథాలయంలో పండగ వాతావరణం కల్పించారు. గ్రంథాలయంలో విద్యార్థులకు యువకులకు కావలసిన 3320 పుస్తకాలను ఏర్పాటు చేశారు. పుస్తకాల తో పాటు వివిధ రకాల పత్రికలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు రంగారావు, విద్యార్థులు పాల్గొన్నారు

## డిప్యూటీ సీఈఓ మహాలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపిన పంచాయతీ రాజ్ ఉద్యోగ సంఘం నేతలు.

**సూర్యాపేట, మే 14 (ప్రభాత వార్త)**

: జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన మహాలక్ష్మిని తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పంతిని శ్రీధర్ నాయుడు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గుయ్యని ప్రసాద్, సహ అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, కోశాధికారి మణి కుమార్, ఉపాధ్యక్షులు యాసీన్, దశరాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హసాన్ అలీ పాల్గొన్నారు. అలాగే సంఘ సభ్యులు శ్రీనివాస్ చారి, మదన్మోహన్ రెడ్డి, పద్మనాభం, రాజశేఖర్, నాగేశ్వర్ రావు, మల్లేష్, మహిళా సభ్యులు శిల్పిక, ప్రియాంక, నాగలక్ష్మి, రాధాకుమారి, మంగమ్మ, మమత, సుమలప్రియ, జ్యోతి, నర్సింహారావు, బాబురావు, కోటేశ్వరరావు, ఖాసీం బాబు, మహేష్, సంపత్ కుమార్, మహేష్ నాగులు తదితరులు పాల్గొన్నారు



# ఎస్ సి, ఎస్ టి ఎట్రాసిటి చట్టాన్ని నీరు గార్చే సుప్రీం తీర్పు ఆందోళనకరం



**హాలియా, ప్రభాతవార్త, మే 14:**

ఎస్ సి, ఎస్ టి చట్టంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆ చట్టాన్ని నీరుగార్చడానికి దోహదం చేస్తుందని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అన్నారు. గురువారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎస్ సి, ఎస్ టి చట్టంలోని సెక్షన్ 3(1)(ఆర్) , సెక్షన్ 3(1)(ఎస్) కింద నేరాన్ని రుజువు చేయడానికి, కుల దూషణ సంఘటన ప్రజా వీక్షణలో ఉన్న ప్రదేశంలో జరగాలని, అది ప్రజల దృష్టికి అందుబాటులో ఉండాలని, ఒకవేళ అది ప్రైవేట్ స్థలంలో జరిగినా, ప్రజలు దానిని గమనించే అవకాశం ఉండాలని సుప్రీంకోర్టులోని ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం తీర్పునిచ్చింది. దురదృష్టవశాత్తు, గిరిజ కుమారి, ఇతరులు వర్సెస్ ఢిల్లీ రాష్ట్రం కేసులో సుప్రీంకోర్టు సంకుచిత, చట్టబద్ధమైన దృక్పథాన్ని అవలంబించి, ఎఫ్ఐఆర్, ఛార్జిషీట్‌ను రద్దు చేయాలని ఆదేశించింది. అయితే ఈ తీర్పు అనేక కారణాల వల్ల దళితుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. దేశంలోని చాలా ప్రాంతాల్లో ఎస్సి, ఎస్టిలపై అఘాయిత్యాలు విపరీతంగా పెరుగుతున్న సమయంలో ఈ తీర్పు రావడం పెత్తందారులకు సంతోషకరంగా దళితులు, గిరిజనులకు ఆందోళనకరంగా ఉంటుందన్నారు. ఈ తీర్పు వారి హక్కులను ప్రతికూలంగా ప్రభావితం చేసే సుప్రీంకోర్టు తీర్పులు, ప్రకటనల పరంపరలో ఉందన్నారు. ఈ తాజా తీర్పు ఇళ్లు, కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఇతర బహిరంగ ప్రదేశాలలో ఎస్ సి , ఎస్ టిలకు అవమానాలు, దూషణలను పెంచుతుందేమోనని అయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తీర్పు పై అన్ని రాజకీయ పార్టీలు దళిత గిరిజనులు అభ్యుదయ వాదులు స్పందించాలని కోరారు. ఈకార్యక్రమంలో కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను, జిల్లా కమిటి సభ్యులు దొంతల నాగార్జున, దోరెపల్లి మల్లయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# క్షుద్ర పూజల పేరుతో 54 గ్రాముల బంగారం అపహరణ

**నిందితుడి అరెస్ట్, బంగారం రికవరీ, రిమాండ్‌కు తరలింపు.**

**చివ్వేంల, మే 14 ప్రభాత వార్త:**

పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ రాజశేఖర్ మాట్లాడుతూ క్షుద్ర పూజల పేరుతో ఓ మహిళను, ఆమె కుటుంబాన్ని మూఢనమ్మకాలతో భయపెట్టి 54 గ్రాముల బంగారం అపహరించిన నిందితుడిని పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేసి, అపహరించిన బంగారాన్ని పూర్తిగా రికవరీ చేసి రిమాండ్‌కు తరలించారుఅనితెలిపారు. .మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి గ్రామానికి చెందిన పేర్ల చిరంజీవి (48) అనే వ్యక్తి వృత్తిరీత్యా నాటు మందులు, చెట్టు మూలికలు అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. అయితే సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ప్రజల బలహీనతలను, ముఖ్యంగా దైవభక్తి మరియు మూఢనమ్మకాలను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ క్రమంలో కుడకుడ (స్నేహనగర్) ప్రాంతానికి చెందిన లింగంపల్లి మమత కుటుంబంతో పరిచయం పెంచుకున్న నిందితుడు, వారి ఇంట్లో గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలు, మరణాలు చోటుచేసుకున్నాయని తెలుసుకుని, మీ ఇంట్లో క్షుద్ర శక్తులు ఉన్నాయి. చేతబడి జరిగింది.. వెంటనే శాంతి పూజలు చేయకపోతే మరిన్ని ప్రమాదాలు జరుగుతాయి" అంటూ భయాందోళనకు గురిచేశాడు. ఈ నెల 8వ తేదీన మమత ఇంటికి వెళ్లిన చిరంజీవి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు నటిస్తూ, ఆమె మెడలోని పుస్తెల తాడు, ఇంట్లోని చంద్రహారం, గోల్డ్ చైన్, బిళ్ల తదితర బంగారు ఆభరణాలను తీసుకున్నాడు. వాటిపై చేతబడి ఉందని చెప్పి మట్టి గురుగిలో వేస్తున్నట్లు నమ్మించి, అత్యంత చాకచక్యంగా వాటిని తన సంచిలోకి మార్చుకున్నాడు. అనంతరం ఈ గురుగిని 21 రోజుల వరకు ఎవ్వరూ తెరవకూడదు, అలా చేస్తే ప్రమాదం జరుగుతుంది" అని హెచ్చరించి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కొంతసేపటికి బాధిత కుటుంబ సభ్యులకు అనుమానం



రావడంతో గురుగిని తెరిచి చూడగా అందులో బంగారం లేకపోవడం గమనించి షాక్‌కు గురయ్యారు. వెంటనే బాధితురాలు లింగంపల్లి మమత చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ వి. మహేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా నిందితుడి కదలికలపై నిఘా పెట్టిన పోలీసులు, ఈ రోజు వాహనాల తనిఖీల సందర్భంగా అయిలాపురం శివారులో అనుమానాస్పదంగా వస్తున్న హోండా షైన్ బైక్ టి యస్ 05 యాప్ యన్ 2199 ను ఆపేందుకు ప్రయత్నించారు. పోలీసులను చూసిన నిందితుడు పారిపోవడానికి యత్నించగా, అప్రమత్తమైన పోలీసులు వెంటాడి అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ నిర్వహించగా అతని వద్ద నుంచి 54.198 గ్రాముల బంగారం లభ్యమైంది. విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. దీంతో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి, అపహరించిన 54 గ్రాముల బంగారం, హోండా షైన్ బైక్‌తో పాటు వివో మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు కీలక సూచనలు చేశారు. క్షుద్ర పూజలు, చేతబడి, మూఢనమ్మకాల పేరుతో ఎవరు భయపెట్టినా నమ్మవద్దని, ఇలాంటి మోసగాళ్లపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కేసు విచారణను సీఐ జి. రాజశేఖర్ పర్యవేక్షణలో ఎస్ఐ వి. మహేశ్వర్ మరియు పోలీసు సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించారు

# అధికారులకు సరైన సమాచారాన్ని అందించాలి

**హాలియా, ప్రభాతవార్త, మే 14:**

ప్రజలు జనాభా లెక్కల అధికారులకు సరైన సమాచారాన్ని అందించాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి అన్నారు. హాలియాలో ఇండ్ల జాబితా సేకరణలో భాగంగా గురువారం నుండి ఇండ్ల జాబితా సేకరణ సెన్సెస్ అధికారులచే ప్రారంభించారు. మున్సిపాలిటీ లో మొదటగా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ఇంటి జాబితా సేకరణ పూర్తి చేసినట్లు తెలిపారు. అదే విధంగా అన్ని వార్డులలో ఇండ్ల జాబితా సేకరణ కార్యక్రమం తనిఖీ నిర్వహించారు. ప్రజలందరూ ఇండ్ల జాబితా సేకరణలో చురుగ్గా పాల్గొనాలని అన్నారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు, ఎనుమరేటర్లు, సూపర్వైజర్లతో కలిసి తనిఖీ గణన ప్రక్రియను నిర్వహించడం జరిగిందన్నారు.

# మహిళా కమిషన్ సభ్యురాలు షకీరాకు ఘన సత్కారం

**సంస్థాన్ నారాయణపురం, మే 14 ప్రభాత వార్త..**



రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా మహమ్మద్ షకీరా నియామకమైన సందర్భంగా మహమ్మద్ షకీరా ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపిన మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా కమిషన్ సభ్యురాలుగా ముస్లిం మ హిళా షకీరా కు చోటు కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదా లు తెలిపారు.

# బడిబాట కార్యక్రమం

**హాలియా, ప్రభాతవార్త, మే 14:**

99 రోజుల ప్రజా పాలనలో భాగంగా ఈనెల 11 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించే విద్యా వారోత్సవాల సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాలియా ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, ప్రజలతో కలిసి కరపత్రాలు అందజేసి పాఠశాల యొక్క గొప్పతనాన్ని విశిష్టతలు తెలియజేశారు. విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, సైదులు, రామకృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి, వసంత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఇండ్లకోటయ్య గూడెంలో వినూత్న బడిబాట




**నిడమనూరు ప్రభాతవార్త మే 14**

ప్రజా పాలన విద్యా వారోత్సవాల్లో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో మండలంలోని ఇండ్ల కోటయ్య గూడెం గ్రామంలో వినూత్నంగా జరిగింది. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు నూనె సుదర్శన్ ఉపాధ్యాయులు బానోతు శ్రీను మరియు పాఠశాల సిబ్బంది కలిసి గ్రామంలో ప్రతి ఇంటికి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే కాకుండా గ్రామంలో ప్రజలంతా ఉపాధి హామీ పథకము పనుల్లో ఉండటంతో వారిని కలవాలనే ఉద్దేశంతో వారి పని ప్రదేశానికి వెళ్లి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు తల్లిదండ్రులు పెద్దల సమక్షంలో చర్చించి మన ఊరు మన బడి మనబడి ని మనమే రక్షించుకుందామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నూనె సుదర్శన్ మాట్లాడుతూ గత సంవత్సరం గురుకులాల్లో పాఠశాల నుండి నలుగురు విద్యార్థులుఈ సంవత్సరం విద్యార్థులు ఇద్దరు విద్యార్థులు సెలెక్ట్ కావడం జరిగిందని తెలిపారు. మనబడి నీ మనము అభివృద్ధి పరుచుకుంటూ పాఠశాలలో పూర్తిగా మోలిక వసతులు కల్పిస్తూ వారానికి మూడు గుడ్లు, జావా అందిస్తామని, మధ్యాహ్న భోజనం ఉచితంగా నోటు పుస్తకాలు, వచ్చే విద్యా సంవత్సరం నుండి బ్రేక్ ఫాస్ట్ అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, శ్రీను, గ్రామ సర్పంచ్ పోకల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ దిష్టిబొమ్మ దగ్ధం

**హాలియా, ప్రభాతవార్త, మే 14:**

నీట్ పేపర్ లీకేజ్ కి నిరసనగా నాగార్జునసాగర్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హాలియాలో గురువారం ధర్నా నిర్వహించి మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు భానుచందర్ రెడ్డి మాట్లాడుతూ పేపర్ లీకేజీతో విద్యార్థుల భవిష్యత్తును మోదీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. కష్టపడి చదివి విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని దేశంలో చదువుకునే విద్యార్థులకు భద్రత ఇవ్వలేని ప్రభుత్వం అధికారంలో ఉండే అర్హత కోల్పోయిందన్నారు. ఎన్ టి ఏ నే స్వయంగా పేపర్ లీకేజ్ జరిగినట్లు అంగీకరించి పరీక్షను రద్దు చేయడం దేశ విద్య వ్యవస్థకు మచ్చ అని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ట్యాంక్ నిర్మాణాలను పర్యవేక్షించిన పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ

**హాలియా, ప్రభాతవార్త, మే 14:**

అమృత్ స్కీం లో భాగంగా నిర్మాణంలో ఉన్న సాగర్ రోడ్డులో ఉన్నటువంటి ఎంఎల్ఆర్ వెంచర్ లో ఉన్న ట్యాంకుల యొక్క నిర్మాణాలను పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో మొత్తం నాలుగు ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నట్లు పెద్దగూడెం స్టేజి వద్ద 200 కే ఎల్, అనుమల వద్ద 500 కేఎల్, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద 900 కేఎల్, సాగర్ రోడ్డులోని ఎంఎల్ఆర్ వెంచర్ లో 300 కేఎల్ ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నట్లు వీటికి మొత్తానికి నాలుగు కోట్ల బడ్జెట్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. నాలుగు ట్యాంకుల నిర్మాణాలను ఎక్కువ మంది లేబర్ పిలిపించి త్వరితగతిన పూర్తయ్య విధంగా చూడాలని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రరెడ్డి కోరగా ట్యాంకుల నిర్మాణాలను ఆరు నెలల్లో పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ డి ఈ, ఏఈ తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీసేవలు

**మేళ్ళచెరువు మే 14 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీషిర్డిసాయిబాబా ఆలయంలో గురువారం సందర్భముగా పల్లకీసేవలు, హారతులు, సహాస్రనామార్చనలు, అభిషేకములు, దైవనామస్మరణభజనలు, గుడిసేవలు, శ్రీ దత్తాత్రేయస్వామి వారికి, శ్రీ గణపతిస్వామివారికి అష్టోత్తరశతనామార్చనలు, విశేషపూజలు, అర్చనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సదుపాయాలు మెరుగైన విద్య

### మండల విద్యాధికారి బాలు

**నేరేడుచర్ల మే 14 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యతో పాటు ప్రభుత్వం సకల సదుపాయాలు కల్పిస్తుందని మండల విద్యాధికారి బాలు అన్నారు, ఆయన



గురువారం విద్యావారోత్సవాలలో భాగంగా నేరేడుచర్ల లోని పిఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఆధ్వర్యంలో ఉపాధ్యాయని ఉపాధ్యాయులు స్థానిక మున్సిపాలిటీ పరిధి ఆవాస ప్రాంతాలలో నిర్వహించినప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో కల్పిస్తున్న ప్రగతి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి చేపట్టే పనులను వివరించారు బడిబాటలోఇంటింటి ప్రచారంలో తల్లిదండ్రులకు పాఠశాల కరపత్రాలద్వారా అవగాహన కల్పించారు ,నాణ్యమైనవిద్యతో పాటు అన్ని వసతులు సదుపాయాలుగల ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లల్ని చేర్పించాల్సిందిగా అవగాహన కల్పించారు అనంతరము పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయ సమావేశము నిర్వహించారు,ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు ఇంజమూరి శ్రీకాంత్,గుగులోతు రవినాయక్ స్థానికులు డి సంజీవరెడ్డి ఉపాధ్యాయులు ఎం సైదులు ఎం జానకిరాములు ఎం నాగమణి కొనతం వెంకటరెడ్డి బికోజి టి రామ్మూర్తి ఎంయాదగిరి ఎం బాలు ఎన్ నరసింహారావు కే వెంకటేశ్వరరావు సరస్వతి ఆర్పీలు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం వైఫల్యమే నీట్ పేపర్ లీక్

**నేరేడుచర్ల మే 14 ప్రభాతవార్త**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ వైపల్యమే నీట్ పేపర్ మరొకసారి లీక్ అయిందని బి ఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాఘోలు నవీన్ కుమార్ ఆరోపించారు,నేరేడుచర్ల మున్సిపాలిటీ లో నిట్ ఎగ్జామ్ రాసిన విద్యార్థులతో కలసి ఆయన మాట్లాడుతూ పకడ్బందీగా పరీక్షలు నిర్వహించ లేకపోవడం వల్మనె నీట్ పేపర్ లీక్ అయ్యింది అని ఏకంగా పరీక్షనే రద్దు చేయాల్సిన దుస్థితి వచ్చిందని,పగలూ రాత్రి కష్టపడి చదివిన లక్షలాది



మంది విద్యార్థుల భవిష్యత్తును బీజేపీ ప్రభుత్వం అంధకారంలోకి నెట్టిందని విచారం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమం లో మాజీ బిఆర్ యస్వి నియోజకవర్గ అధ్యక్షులు పల్లెపంగ నాగరాజు తకెళ్ళ నాగార్జున భరత్ సాత్విక్ భూమిక సింధు సుష్మ తదితరులు పాల్గొన్నారు

## పెరిక కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కు ఘన సన్మానం

**హుజూర్ నగర్ రూరల్, మే14, ప్రభాతవార్త:**

ఇటీవల రాష్ట్ర పెరిక కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా ఎన్నికైన దొంగరి వెంకటేశ్వర్లు ను మండలం లోని నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం హైదరాబాదులో పదవీ భాద్యతలు స్వీకరించిన దొంగరి వెంకటేశ్వర్లు , వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్ లను హుజూర్ నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈదుప్పగంటి సుబ్బారావు, కరక్కాయల గూడెం సర్పంచ్ మచ్చా వెంకటేశ్వర్లు పులమాలలు వేసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.



## నీట్ పరీక్ష పేపర్ లీక్ చేసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**పాలకీడు, మే,14, ప్రభాతవార్త**

దేశవ్యాప్తంగా వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్షలో వరుసగా జరుగుతున్న అవకతవకలు విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు తీవ్రంగా ఖండించారు. పాలకీడు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు మరియు వారి



తల్లిదండ్రులు అపారమైన శ్రమ, ఖర్చుతో ఈ పరీక్షకు సిద్ధమవుతుంటే, ప్రశ్నాపత్రాల లీకేజీలు, మాస్ కాపీయింగ్, మార్కుల మానిప్యులేషన్ వంటి ఘటనలు విద్యా వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని ఆయన అన్నారు.బీజేపీ మోడీ ఆవలంబిస్తున్న విధానాలు విద్యను కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి నెట్టివేయడం, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలహీనపరచడం వల్లే ఇటువంటి అవినీతి పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభకు న్యాయం జరగాలంటే పరీక్షల నిర్వహణలో సంపూర్ణ పారదర్శకత ఉండాలని, కేంద్ర ప్రభుత్వం మరియు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ యన్ టి ఏ వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.గతంలో జరిగిన అక్రమాలకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, అక్రమాలకు బీజేపీ పూర్తిగా సహకరిస్తున్నట్లు కనిపిస్తుందని,మేము నిజాయితీ పరులం అని అబద్దాలు చెప్పుకోవడం బీజేపీ కె చెల్లిందని,నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే విధానాలను సహించబోమని, అవసరమైతే విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమాలు చేపడతామని ధనుంజయ నాయుడు హెచ్చరించారు.

## పరపతి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి,

**హుజూర్ నగర్ టౌన్, మే 14, ప్రభాత వార్త :**

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ సహకా ర పరపతి సంఘాలకు నామినేటెడ్ పద్ధతి కాకుండా నేరుగా ఎన్నికలు నిర్వహించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకా ర సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ హుజూర్ నగర్ పట్టణ ఆర్డిఓ కార్యాలయం ముందు రైతులు నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికల నిర్వహించాలని నామినేట్ చేసే పద్ధతి సరైనది కాద ని ఇది ప్రజాస్వామ్య విరుద్ధ మని అన్నారు. వ్యవసాయం మీద ఆధా రపడి రైతులు దేశంలో, రాష్ట్రంలో 70 శాతం మంది ఉన్నారని వారికి అందుబాటు లో ఉండే గ్రామీణ బ్యాంకు వ్యవసాయ పరపతి సంఘములే అని తెలిపారు. నాడు రైతులు సంఘటితంగా ఏర్పాటు చేసుకున్న పరపతి సంఘాల విధా నాలను, ఎన్నికలను మార్చవద్దని వాటి స్వతంత్ర ప్రతిపత్తి కాపాడి రైతులను ఆదుకోవాలని కోరారు. వ్యవసాయ సహకార పరపతి సంఘాలు చిన్న, సన్న కారు రైతాం గానికి సహాయపడే విధంగా విధి విధానాలను ఇంకా మెరుగు పరచా ల్సింది పోయి వాటి ఉనికి ప్రమాదం గా మారే విధంగా ప్రభుత్వాలు వాటి హక్కులను కాల రాస్తే చూస్తూ ఊరుకోబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లావుల రాములు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండు వెంకటేశ్వర్లు, దేవరం మల్లేశ్వరి, నాయకులు ఎల్లావుల రమేశ్, మామిడి నరస య్య, సోమగాని కృష్ణ, మామిడి వెంకయ్య, కౌన్సిలర్ చెన్నగాని సైదులు ఇందిరాల వెంకటేశ్వర్లు, కుడితొట్టి స్వామి, బంటు శ్రీనివాస్, బత్తిని మల్లయ్య తదితరులు పాల్గొ న్నారు



## ఉపాదిహామీ పనుల వద్ద వివాదం

### ఇరువర్గాలపై కేసు నమోదు

**హుజూర్ నగర్ క్రైమ్, మే14 , ప్రభాతవార్త:**

ఉపాదిహామీ పనులు ప్రారంబొత్సవము కారణంగా జరిగిన వివాదములో ఇరువర్గాల పై కేసులు నమోదు చేసి వారిని బైండోవర్ చేసినట్లు ఎస్ ఐ చలికంటి నరేష్ తెలిపారు. బుధవారం ఎస్ఐ వివరాల ప్రకారం మండలంలోని లక్కవరం గ్రామంలో ఈ నెల 13 న ఉపాదిహామీ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఫోటోలు దిగే సంధర్భంలో సర్పంచ్ గవిని లింగస్వామి , ఉపసర్పంచ్ కస్తాల శాంతయ్య ల మధ్య జరిగిన స్వల్ప వాగ్వాదం ఘర్షణ కు దారి తీసి సర్పంచ్ లింగస్వామి కాలికి తీవ్రగాయాలు అయ్యాయి. ఈ ఘటనపై ఇరువర్గాలవారు పోలీసు స్టేషన్ లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ఆరంబించిన ఎస్ ఐ ఇరువర్గాల వారికి పోలీస్ స్టేషన్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కౌన్సిలింగ్ ఇచ్చారు . అనంతరం స్థానిక తహసీల్దార్ బి కవిత ఎదుట బైండ్ ఓవర్ చేశారు. బైండోవర్ నిబంధనలను ఉల్లంగించిన వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని వారిని హెచ్చరించారు .

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**చింతలపాలెం, మే 14 (ప్రభాత వార్త) :**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మాజీ వైస్ ఎంపీపీ పోల్నెడి శ్రీనివాస్ రావు అన్నారు . గురువారంమండలంలోని గుడిమల్కాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీయూపీఎస్ పాఠశాలలో



ఉపసర్పంచ్ మేడిశెట్టి నరసింహారావు అధ్యక్షతన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సదుపాయాలను తల్లిదండ్రులు వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రతిభావంతులుగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య పెరగడానికి ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొల్ల రాంబాబు, చింతారెడ్డి చిలకారెడ్డి, గల్లా శ్రీనివాసరావు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు

**హుజూర్ నగర్ టౌన్, మే 14, ప్రభాత వార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అభివృద్ధి కార్యక్ర మం లో నిర్వహించనున్న విద్యా వారోత్సవాల కార్యక్ర మం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం పేరెంట్ టీచర్ మీటింగ్, పూర్వ విద్యార్థుల సమ్మేళనం తో పాటు డిగ్రీ విద్యలో ఉత్త మ ప్రతిభ చాటిన విద్యార్థుల ను, తల్లిదండ్రులను కళాశాల ప్రిన్సిపల్ రామారావు, అధ్యా పకులు ఘనంగా శాలువాల తో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఐ క్యు ఏసి కో ఆర్డినేటర్ ఎస్ ప్రియాంక, బీ శ్రీనివాస్ డాక్టర్ నాగేష్ బి నాగార్జున, డాక్టర్ జే వెంకటేశ్వర్లు,వి .లక్షీ ్మనారాయణ, మాలతి మట్టయ్య ప్రవీణ్, రాధా, పాల్గొన్నారు



# రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్లోడింగ్ లో జాప్యం చేయొద్దు

**చౌటుప్పల్ లో రైస్ మిల్లులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించిన కలెక్టర్ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**చౌటుప్పల్, మే 14 ప్రభాతవార్త**

మిల్లుల వద్ద ధాన్యం లోడ్ తో వచ్చిన లారీలను వెను వెంటనే అన్లోడ్ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెంలోని మల్లికార్జున రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంక రెడ్డి తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం రైస్ మిల్లులో దాన్యం లోడు లారీలు ఎన్ని ఉన్నాయని ఆరా తీశారు. లోడ్ తో వచ్చిన లారీలను ఎప్పటికపుడు అన్లోడ్ చేయాలన్నారు. ప్రతి రోజు ధాన్యం లోడుతో ఎన్ని లారీలు మిల్లుకు వస్తున్నాయన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కో లారీ అన్లోడ్ చేయడానికి ఎంత సమయం పడుతుందని, వచ్చిన వెంటనే హమాలీలతో అన్లోడ్ చేయించాలన్నారు. ధాన్యం అన్లోడ్ చేయడం కోసం మిల్లులో హమాలీలు సరిపడా ఉన్నారా లేదా అని ఆరా తీసి సరిపడ హమాలీలు లేకపోతే ఎక్కువ మందిని పెట్టుకొని ధాన్యం దిగుమతి చేయాలన్నారు. ఎట్టి పరిస్థితి లోనూ మిల్లుల వద్ద ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలు ఆగడానికి వీలు లేదన్నారు. ఏ రోజు వచ్చిన లారీ ఆ రోజే అన్లోడ్ చేసి పంపించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంట వెంటనే లారీలను తిరిగి పంపించాలన్నారు. అనంతరం చౌటుప్పల్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ధాన్యం కుప్పలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మార్కెట్ యార్డ్ లో ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చిందని అడిగి



తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు తేమ శాతం చెక్ చేస్తున్నారా, తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యం కాంటా వేయాలని తెలిపారు. కాంటా వేసిన వెంటనే లారీల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. యార్డుకు రోజు ఎన్ని లారీలు వస్తున్నాయి అవి సరిపోతున్నాయా లేదా అదనంగా అవసరం అయితయా అని అడిగారు. తూకం వేసిన ధాన్యం లారీ లేక నిల్వ ఉంచడానికి అవకాశం లేకుండా సరిపడా లారీలు పంపిస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడానికి వీల్లేదన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే లారీలో లోడ్ చేసి మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో వెల్మ శేఖర్ రెడ్డి, తహశీల్దార్ వీరాబాయి, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఆర్ ఐ బాణాల రాం రెడ్డి, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ .భాస్కర్ రావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**



:జిల్లాలో ఆహార కల్తీని పూర్తిగా అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కఠిన చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే కల్తీ వ్యాపారులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆహార భద్రత సలహా కమిటీ సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఆహార భద్రత నియమిత అధికారి పి. స్వాతి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ప్రజారోగ్యం, ఆహార నాణ్యత, కల్తీ నివారణ, విద్యాసంస్థల్లో ఆహార భద్రత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారంపై ప్రత్యేక నిఘా అవసరమని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వంట చేసే సిబ్బందికి తక్షణమే ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఆహార భద్రత అధికారులు, పోలీస్ శాఖ, స్థానిక సంస్థల అధికారులు కలిసి ఉమ్మడి దాడులు చేపట్టి కల్తీ పాల తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన రసాయనాలు, సింథటిక్ పదార్థాలు కలిపే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు విధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో చిరు, మధ్య తరహా ఆహార వ్యాపారులు తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు పొందేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. హోటళ్లు, బేకరీలు, స్వీట్స్ దుకాణాలు, మాంసం విక్రయ కేంద్రాలు, టీ స్టాళ్లలో పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారా అనే అంశంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని వ్యాపారులకు భారీ జరిమానాలు విధించడంతో పాటు లైసెన్సులు రద్దు చేసే చర్యలు తీసుకోవాలని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. కూరగాయలు, పండ్ల సాగులో అధిక మోతాదులో పెస్టిసైడ్స్ వినియోగం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని, రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రసాయన వినియోగాన్ని తగ్గించే దిశగా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు బజార్లు, మార్కెట్లలో విక్రయించే కూరగాయలు, పండ్ల నమూనాలను సేకరించి ప్రయోగశాలలకు పంపించాలని ఆదేశించారు. జిల్లా ఆహార భద్రత నియమిత అధికారి పి. స్వాతి మాట్లాడుతూ జిల్లాలో ఆహార కల్తీని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీ బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయని తెలిపారు. గత కొంతకాలంగా పలు హోటళ్లు, పాల విక్రయ కేంద్రాలు, ఫాస్ట్‌ఫుడ్ దుకాణాలపై తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో మరింత విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రజారోగ్యానికి హానికరంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మనోహర్, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు, పలు శాఖల జిల్లా అధికారులు, ఆహార భద్రత సలహా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘా, అక్రమ రవాణాపై కఠిన చర్యలు

.వరి ధాన్యం రవాణాలో రైతులకు సహకరించాలి.జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.



**సూర్యాపేట, మే 14 ప్రభాత వార్త:**

జిల్లాలో వరి ధాన్యం అక్రమ రవాణా నిర్మూలనతో పాటు రైతులకు ఇబ్బందులు లేకుండా రవాణా సౌకర్యాలు కల్పించేందుకు పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ నరసింహ సూచించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పోలీస్ అధికారులతో కలిసి ఆయన పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాల నుంచి వరి ధాన్యం ఎగుమతి, మిల్లర్ల వద్ద దిగుమతి, రవాణా సౌకర్యాలు, చెక్‌పోస్టుల వద్ద నిఘా, అక్రమ రవాణా నిరోధం వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతులు తమ ధాన్యాన్ని సకాలంలో తరలించుకునేందుకు అవసరమైన వాహనాల సమీకరణలో పోలీసులు సహకరించాలని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమన్వయంగా వ్యవహరించాలని సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని, ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జిల్లాలోకి అంతర్‌రాష్ట్ర సరిహద్దుల ద్వారా అక్రమంగా వరి ధాన్యం ప్రవేశించకుండా చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని ఆదేశించారు. అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమర్థవంతంగా పనిచేసేలా ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. అలాగే ఇసుక, పీడీఎస్ బియ్యం, పశువులు, వరి ధాన్యం వంటి వాటి అక్రమ రవాణా జరగకుండా వాహనాల తనిఖీలు కఠినంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డివిజన్ డీఎస్పీ ప్రసన్నకుమార్, డీసీఆర్‌బీ డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ మగ్దూమ్ అలీ, ఇన్‌స్పెక్టర్లు శివశంకర్, చరమందరాజు, రామకృష్ణారెడ్డి, రాజశేఖర్, ఎస్సైలు ఏడుకొండలు, శివతేజ, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం

**మోతె, మే 14 ప్రభాత వార్త..**



.మండల పరిధిలోని మామిళ్లగూడెం సింగరేణిపల్లి టోల్ ప్లాజా వద్ద గురువారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రిని శాలువాలతో సత్కరించి బొకేలు అందజేశారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రోడ్డు మార్గం ద్వారా ఖమ్మం జిల్లా పర్యటనకు బయలుదేరారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, ఎమ్మార్వో వెంకన్న, కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ రామకృష్ణారెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ భవాని, ఎస్సై అజయ్ కుమార్, డాక్టర్ యట బిందు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ కౌన్సిలర్ కీర్తి లవన్

**.సూర్యాపేట, మే 14 (ప్రభాతవార్త) :**

సూర్యాపేట మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై సూర్యాపేట 19వ వార్డు బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ కీర్తి లవన్ కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమని పేర్కొన్నారు. గురువారం 19వ వార్డుకు చెందిన సుమారు 100 మంది యువకులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిన కీర్తి లవన్‌కు ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ, సెక్యులర్ భావజాలంతో కాంగ్రెస్ పార్టీ దక్షిణ భారతదేశంలో బలంగా ఉందన్నారు. ఐదు రాష్ట్రాల్లో నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉందని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన ఆదరణ ఉందని, మున్సిపల్ ఎన్నికల్లో 34 మంది కౌన్సిలర్లు గెలుపొందగా మరో నలుగురు ఇండిపెండెంట్లు మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. బీజేపీ మత విద్వేష రాజకీయాలను నిరసిస్తూ కీర్తి లవన్ కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు. సూర్యాపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ఇప్పటికే మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించామని, రెండో విడతలో కూడా నిరుపేదలకు ఇళ్లను అందిస్తామని చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సూర్యాపేట అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దనే ఉండటంతో జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. చేరికల విషయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను గౌరవించే సంప్రదాయం



పాటిస్తుందని, స్థానిక నాయకులతో చర్చించిన తర్వాతే కీర్తి లవన్‌ను పార్టీలో చేర్చుకున్నామని చెప్పారు. పాత, కొత్త నాయకులంతా కలిసి పార్టీ బలోపేతంతో పాటు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడై పార్టీలో చేరిన కీర్తి లవన్‌ను తమ పార్టీ కౌన్సిలర్లతో సమానంగా గౌరవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాది, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యండి అంజద్ అలీ, మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, గుణగంటి హేమ సతీష్, చిలుముల సునీల్ రెడ్డి, నాయకులు పొలగాని బాలు గౌడ్, నిమ్మల వెంకన్న, బొప్పాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# రైతులువరి కొయ్యలను కాల్చవద్దు....

**చింతపల్లి,మే14,ప్రభాతవార్త:**

రైతులు పంటకోత అనంతరం మిగిలే వరి అవశేషాలు,వ్యవసాయ వ్యర్థాలను కాల్చవద్దని మండల వ్యవసాయ అధికారిణి శ్రావణకుమారి అన్నారు.పంట అవశేషాలను కాల్చడంవల్ల గాలి కాలుష్యం పెరగడం,భూమి సారవంతత తగ్గిపోవడం,పర్యావరణానికి ప్రజల ఆరోగ్యానికి తీవ్రహాని కలుగుతుదన్నారు.రైతులకు మేలు చేసే వానపాములు,సూక్ష్మ జీవులు చనిపోతాయని అన్నారు.అంతేకాకుండా వల్లవెలువడే పొగ కారణంగా శ్వాస సమస్యలు దగ్గు,కంటి మంటలు ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, అంతేకాకుండా పొలంలో గాలి ప్రసరణ నీటి చొరబాటు తగ్గి తదుపరి పంట దిగుబడి తగ్గిపోతుందని అన్నారు.భూమి గట్టిపడి నీరు నిల్వ సామర్థ్ంతగ్గి చౌడుగా మారుతుందని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన



నిబంధనల ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను కాల్చినట్లయితే జరిమానాలు విధించడం జరుగుందని అన్నారు.సాధారణంగా వ్యవసాయ వ్యర్థాలు లేదా స్టబుల్ కాల్చినట్లయితే రూ.5వేలు, భారీ స్థాయిలో వ్యర్థాలను కాల్చినట్లయితే రూ.25వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని వెల్లడించారు.వ్యవసాయశాఖ,గ్రామపంచాయతీ సంబంధితశాఖల అధికారులు సంయుక్తంగా ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించి,స్టబుల్ బర్నింగ్‌కు పాల్పడే రైతులపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడజరుగుతుందని, కావున రైతులు పంట అవశేషాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాని మండల వ్యవసాయ అధికారి సూచించారు.పంట అవశేషాలను భూమిలో కలిపి సేంద్రియ ఎరువుగా,పశువుల మేతగా,కంపోస్ట్ తయారీకి నియోగించడం,మల్చింగ్ పద్ధతిలో నేల సంరక్షణకు ఉపయోగించడం వంటివి చేయవచ్చన్నారు.పర్యావరణ పరిరక్షణ,భూమి ఆరోగ్యంకోసం స్టబుల్ బర్నింగ్‌ను పూర్తిగా నివారించాలని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# హనుమాన్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**తుర్కపల్లి ,మే 14 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ విగ్రహాన్ని గురువారం గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు సంఘటన స్థలాన్ని పరిశీలించి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో గుర్తుతెలియని కొందరు క్రిమినల్ వ్యక్తులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని వాళ్లను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు .అనంతరం తుర్కపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సై తక్యుద్దీన్ కు ఫిర్యాదు చేశారు. హిందువులు అతి పవిత్రంగా పూజించే హనుమాన్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరారు

# రైతులకు అండగా కేంద్ర ప్రభుత్వం

## ఖరీఫ్ పంటల ఎంఎస్‌పి పెంపుపై రమణారావు హర్షం

**చింతపల్లి,మే14,ప్రభాతవార్త:**

దేశంలోని రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,వెంకటంపేట మాజీ ఉప సర్పంచ్ ధరణి పతి రమణారావు పేర్కొన్నారు.2026-27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి వివిధ పంటల కనీస మద్దతు ధరలను పెంచుతూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రైతులకు లాభదాయకమైన ధరలు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.పెట్టుబడి ఖర్చులపై కనీసం 50శాతం అదనపు లాభం రైతులకు అందేవిధంగా ఎంఎస్‌పిలను నిర్ణయించడం రైతాంగానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు.పెరిగిన ఎంఎస్‌పిలలో వరి, మొక్కజొన్న, రాగులు, జొన్నలు,పప్పుదినుసులు,నూనె గింజలు,పత్తి తదితర పంటలకు గణనీయమైన పెంపు ఉండడం రైతులకు ఆర్థిక భరోసా కలిగిస్తుందని పేర్కొన్నారు.రైతు సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ



ప్రధాన ధ్యేయమని, అన్నదాత సుఖీభవ" అనే సంకల్పంతో మోదీ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని ధరణిపతి రమణారావు అన్నారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రైతుల తరఫున అభినందనలు,కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత కళ్యాణ మహోత్సవం



**తుర్కపల్లి ,మే 14 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామంలోని శ్రీ మాత ఆశ్రమంలో శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత ఆలయ 30వ వార్షికోత్సవం సందర్భంగా గురుమాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం, నేడు శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత శ్రీ సర్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తొలిచుక్క మాధవి శ్యామ్ కుమార్ తెలిపారు. గురువారం మేలుకొలుపు, సుప్రభాత సేవ, కలశ స్థాపన, రుద్రాభిషేకం, ఆదివాసాలు, యంత్రస్థాపన పూజలు, గురుపూజ, నీరాజన సేవ, గ్రామ దేవతల పూజా కార్యక్రమాలు, హారతి, నీరాజన సేవ ,తీర్థప్రసాదాలు, భగవద్గీత పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పాండురంగ ఆశ్రమం వేద బ్రాహ్మణులు అప్పల సత్యనారాయణ శర్మ ,అప్పల గోపాల శర్మ ,అప్పల రాధాపతి శర్మ, అప్పల భవానంద శర్మ, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు

**నార్కట్పల్లి ప్రభాతవార్త మే 14**

దక్షయ కాశీగా విరాజిల్లుతున్నటువంటి నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం లోని శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిని కాంక్షిస్తూ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఆర్యవైశ్యులు సేవారంగంలో ఉన్నత లక్ష్యాలతో పని చేస్తారు కావున వారికి అన్ని చోట్ల ఉచిత ప్రాధాన్యం కల్పిస్తానని మాట ఇచ్చిన శాసనసభ్యులు వేముల వీరేశం ఆయన మాటపై నిలబడుతూ నూతన కమిటీలో నియోజకవర్గానికి చెందిన ముగ్గురు ఆర్యవైశ్యులకు స్థానం కల్పించడం పట్ల ఆర్యవైశ్య నాయకులు హర్షం వ్యక్తం చేశారు గురువారం చెరువుగట్టులోని శ్రీ అన్నపూర్ణ వాసవి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రంలో నూతన చైర్మన్ మరియు ధర్మకర్తలకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సత్రం అధ్యక్షులు రంగా సీతయ్య మరియు కమిటీ సభ్యులు ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మతో కలిసి నూతన చైర్మన్ మరియు ధర్మకర్తలను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వేముల వీరేశంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతన చైర్మన్ వారాల రమేష్, ధర్మకర్తలు రంగా శ్రవణ్



కుమార్, ఇడుపుల సంపత్ కుమార్, ఎక్స్ అఫీషియో సభ్యులు,ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ లను రంగ సీతయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో రంగ నర్సయ్య, తడకమళ్ళ భిక్షమయ్య, రంగ ధనుంజయ, వాస నగేష్, బండారు సృజన్ కుమార్, వాస శ్రీనివాస్, రంగ రాజు, బిళ్ళ కంటి శ్రీకాంత్, భాశెట్టి శ్రీనివాస్, గంప నాగభూషణం, రంగ వెంకన్న, రవి, శివకోటి కిషన్, వెంపటి సుధాకర్, శ్రీను, మేనేజర్ ప్రసాద్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చదివించాలి..




**మర్రిగూడ,మే14,ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచే లక్ష్యంతో ఉపాధ్యాయులు ప్రొ.జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రూప్ సింగ్, ఉపాధ్యాయులు గ్రామంలో పర్యటిస్తూ తల్లిదండ్రులను కలుసుకుని పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్,ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న ఉచిత విద్య,పుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను వివరించారు.అలాగే పాఠశాలల్లో అమలు చేస్తున్న ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ తరగతులు, మెరుగైన బోధన విధానాల గురించి తల్లిదండ్రులకు తెలియజేశారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న ఈ ప్రచారానికి ప్రజలనుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు సర్పంచ్,ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం రూప్‌సింగ్,ఉపాధ్యాయులు బాలరాజు,కృష్ణ,శోభ, నాగేంద్రమ్మ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు..

# విజయవంతంగా టీజీ ఐసెట్ నిర్వహణ

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 14**

తెలంగాణ రాష్ట్ర సమగ్ర ప్రవేశ పరీక్ష టీజీ ఐసెట్ 2026 ను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 69 పరీక్షా కేంద్రాలలో సమర్థవంతంగా నిర్వహించారు. మూడు సెషన్లలో నిర్వహించిన ఈ పరీక్ష పరదర్శకంగా నిర్వహించారు. పరీక్షా నిర్వహణలో అధికారులు పాటించిన ప్రమాణాలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయని స్పష్టమైంది.మొత్తం 56,206 మంది నమోదు చేసుకున్న అభ్యర్థుల్లో 51,146 మంది హాజరయ్యారు. 5,060 మంది గైర్హాజరయ్యారు. దీంతో మొత్తం హాజరు శాతం 91 శాతంగా నమోదైంది. ఎంబీఏ మరియు ఎం సి ఏ కోర్సుల్లో ప్రవేశం కోసం టీజీ ఐసెట్ -2026కు విద్యార్థుల నుంచి వచ్చిన ఈ భారీ స్పందన వారి ఉన్నత ఆశయాలను ప్రతిబింబిస్తోందని కన్వీనర్ ఆచార్య అలువాలా రవి అన్నారు. గురువారం ఉదయం సెషన్‌లో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం (ఎం జీ యూ ) ఉపకులపతి, టీజీ ఐసెట్ -2026 చైర్మన్ ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, అధికారుల మరియు పరిశీలకుల సమక్షంలో ప్రశ్నాపత్రం సెట్ కోడ్ "ది"ను అధికారికంగా విడుదల చేశారు. సెషన్‌కు 18,711 మంది నమోదు చేసుకోగా, 17,056 మంది హాజరయ్యారు. హాజరు శాతం 91.17 కాగా, 1,652 మంది గైర్హాజరయ్యారు.టీజీ ఐసెట్ కార్యాలయం, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, నల్గొండ నుంచి కన్వీనర్, కో కన్వీనర్లు అన్ని పరీక్షా కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షించారు. నిరంతర సమన్వయం, రియల్‌టైమ్ మానిటరింగ్, నిర్దేశిత నిబంధనలకు కట్టుబాటు వంటి చర్యలతో పరీక్ష ప్రశాంతంగా, సమర్థంగా, పారదర్శకంగా నిర్వహించారు . ఈ సందర్భంగా టీజీ ఐసెట్ -2026 కన్వీనర్ ఆచార్య అలువల రవి మాట్లాడుతూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పరీక్ష విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ మరియు అధికారులు, పరీక్షా అధికారుల సమన్వయం, అభ్యర్థులు, సిబ్బంది, ఇతర భాగస్వాముల సంపూర్ణ సహకారం వల్లే ఈ విజయము సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. సాంకేతిక సహకారం అందించిన టీసీఎస్ సిబ్బందికి, బాధ్యతాయుతమైన వార్తా కవరేజ్ అందించిన ప్రెస్ మరియు మీడియాకు, అలాగే నిరంతర సేవలు అందించిన టీజీ ఆర్ టి సి , విద్యుత్ శాఖలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలులో మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

**కట్టంగూర్, మే 14, ప్రభాతవార్త**



ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మిల్లర్ల అక్రమాలను అరికట్టి, ఆందోళనలో ఉన్న రైతులను తక్షణమే ఆదుకోవా లని నల్గొండ జిల్లా కట్టంగూర్ మండలం మునుకుంట్ల గ్రామ రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వారు కట్టంగూర్ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలోని ఐకెపి సెంటర్‌లో మార్చి మొదటి వారం నుండి నేటి వరకు సుమారు 126 మంది రైతులు ధాన్యం పోశారని, అయితే, ఇప్పటివరకు కేవలం 24 మంది రైతుల ధాన్యాన్ని మాత్రమే అధికారులు తూకం వేశారని. ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం బస్తాకు 42.200 కిలోల చొప్పున తూకం వేస్తున్నప్పటికీ, మిల్లుల వద్ద రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి సెంటర్లో తూకం వేసి పంపిన ధాన్యాన్ని మిల్లర్లు 34 రోజుల పాటు నిలిపివేస్తున్నారని, అన్ లోడ్ చేసే సమయంలో ఒక్కో లారీకి 7 నుండి 9 క్వింటాళ్ల వరకు తరుగు తీస్తూ రైతుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లుల వద్ద ఆలస్యం అవుతుందనే సాకుతో లారీ యజమానులు, డ్రైవర్లు రైతుల నుండి బస్తాకు 6 నుండి 9 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నారని, ఒకవైపు తరుగు పేరుతో మిల్లర్లు, మరోవైపు అదనపు ఛార్జీల పేరుతో లారీ వాళ్ళు దోచుకోవడంతో సామాన్య రైతు భారీగా నష్టపోతున్నాడని తెలిపారు. “మిల్లుకు వెళ్లిన లారీలను ఎటువంటి తరుగు లేకుండా 24 గంటల్లోపు అన్ లోడ్ చేయించాలని, నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తహశీల్దార్ కు వినతిపత్రం అందజేసిన వారిలో రైతులు ముడుసు బిక్షపతి, కడారి అభిరామ్, ఊటుకూరి పురుషోత్తం, గొల్లాల సైదులు, గొల్లాల రమేష్, ముప్పిడి శంకర్, నిమ్మనగోటి జలంధర్, బీమనబోయిన పరమేష్, గంగనబోయిన వీరాంజనేయులు, చిలుముల వెంకన్న, ఇప్పలపల్లి రవి, పోషణబోయిన లింగస్వామి, కడారి సిద్దు, పన్నాల గంగారం పాల్గొన్నారు.

# భవిష్యత్తు భారత నిర్మాణానికి బీఎడ్ సిలబస్ పునర్వ్యవస్థీకరణ అనివార్యం

## ఆచార్య మృణాళిని.

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 14**



బీఎడ్ స్థాయిలో చదువుతున్న విద్యార్థులు రేపటి పాఠశాల ఉపాధ్యాయులు, సమాజ మార్పుకు మార్గదర్శకులు, దీపస్తంభాలు కావాలని ఆచార్య మృణాళిని పిలుపునిచ్చారు. గురువారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తలపెట్టిన విద్య వారోత్సవాలలో బిఈడి అధ్యాపకులకు సిలబస్ మరియు మూల్యాంకనం పై అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచార్య మృణాళిని మాట్లాడుతూ భవిష్యత్ తరాల తలరాత అను మహా యజ్ఞంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం అన్నారు. భవిష్యత్తు భారత నిర్మాణానికి మారుతున్న సామాజిక సాంకేతికతను దృష్టిలో ఉంచుకొని సిలబస్ మార్పు అంశాలను ముందుంచి విశేషోపన్యాసం చేశారు. ఉపాధ్యాయ విద్య ప్రస్తుత సవాళ్లు, అవకాశాలు, మరియు నూతన సిలబస్ రూపకల్పన లక్ష్యాలను ఆమె సవివరంగా వివరించారు. ఉపాధ్యాయ విద్య సిలబస్ నిరంతరం సమీక్షించి, సమాజ అవసరాలు, జాతీయ విద్యా విధానం 2020, మరియు కొత్త జాతీయ పాఠ్యాచర్యా పరిపాట్లు ప్రకారం పునర్‌రూపకల్పన చేయడం ఉపాధ్యాయ విద్యాసంస్థల బాధ్యత అని పేర్కొన్నారు. సిలబస్‌పునర్వ్యవస్థీకరణతో పాటు దాని అమలులో ఉపాధ్యాయుల బాధ్యత అత్యంత కీలకమని ఆమె స్పష్టం చేశారు. కొత్త సిలబస్ ఉన్నప్పటికీ దాన్ని తరగతి గదిలో జీవంతంగా మలచే శక్తి ఉపాధ్యాయుల్లోనే ఉందని, వారి బోధనా శైలి, విలువల బోధన, శ్రద్ధ, సహానుభూతి ఉండినప్పుడే విద్యార్థుల్లో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, నైతిక విలువలు వికసిస్తాయని ఆమె వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు సిలబస్ అమలు, సిద్ధాంత (థియరీ) మరియు ప్రాక్టికల్ పరీక్షల మూల్యాంకనం, అసైన్‌మెంట్ల రూపకల్పన, అంతర్గత మార్కుల విధానం వంటి అంశాలపై కొన్ని ప్రశ్నలు, సందేహాలు లేవనెత్తారు. ఈ ప్రశ్నలన్నింటికీ ప్రొ. మృణాళిని ఉదాహరణలతో సమాధానమిస్తూ పారదర్శకమైన, నైపుణ్యపరమైన మూల్యాంకన వ్యవస్థ అవసరాన్ని వివరించారు. మూల్యాంకనం అనేది కేవలం మార్కుల కేటాయింపుకే పరిమితం కాకుండా విద్యార్థుల అభ్యాస ప్రయాణాన్ని అభివృద్ధి దిశగా నడిపించే సాధనంగా ఉపయోగించాలన్నారు. ఉపాధ్యాయ వృత్తిని “పవిత్రమైన, మహోన్నత వృత్తి”గా సంబోధిస్తూ, భవిష్యత్ ప్రపంచాన్ని నిర్మించే మౌలిక శక్తి గురువులేనని ఆమె అన్నారు. విద్యార్థుల్లో మానవీయ విలువలు, రాజ్యాంగ స్ఫూర్తి, సామాజిక న్యాయం పట్ల అంకితభావం పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఆమె జ్ఞాపకం చేసారు. ఈ కార్యక్రమంలో నల్గొండలోని ఎన్జి కాలేజీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ప్రసన్నకుమార్, “స్వయం“ వంటి జాతీయ స్థాయి మూక్స్ వేదికల ప్రాధాన్యంపై ప్రసంగించారు. ప్రభుత్వ, విశ్వవిద్యాలయాలు అభివృద్ధి చేసిన స్వయం , ఎన్ పి టి ఈ ఎల్ , ఈ పీజీ పాఠశాల వంటి వేదికల ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, ప్రముఖ సంస్థలు రూపొందించిన కోర్సు లు విద్యార్థులకు “రెయిన్‌బో ఆఫ్ కోర్సెస్” రూపంలో లభ్యమవుతున్నాయని ఆయన అన్నారు. డా. ప్రసన్నకుమార్ ప్రతి బీఎడ్ విద్యార్థి తన రెగ్యులర్ కోర్సుతో పాటు స్వయం –మూక్స్ కోర్సుల్లో కనీసం ఒకదాంట్లో అయినా నమోదు కావాలని సూచించారు. ఈ కోర్సు లు ఉచితంగా లేదా చాలా తక్కువ ఖర్చుతో లభ్యమవుతుండటంతో, తాజా బోధనా పద్ధతులు, విద్యా సాంకేతికతలు, అంశ జ్ఞానం వంటి అంశాల్లో విద్యార్థులు ప్రపంచస్థాయి బోధకులనుంచి నేర్చుకునే అరుదైన అవకాశం కలుగుతోందని ఆయన చెప్పారు. మూక్స్ కోర్సు లు విద్యార్థులకే కాక ఉపాధ్యాయులకు కూడా ఒకేసారి నేర్చుకునే అద్భుత వేదికలని డా. ప్రసన్నకుమార్ ఉటంకించారు. ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించేటప్పుడు, తాను కూడా కొత్త కోర్సు లు, సర్టిఫికేషన్లు చేస్తూ ఉండటం వల్ల నిరంతర అభ్యాసం సంస్కృతి ఏర్పడి, పోటీభరిత ప్రపంచంలో నిలదొక్కుకునే సామర్థ్యం పెరుగుతుందని ఆయన వివరించారు. ఎంజియూ రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్య సిలబస్ పునర్వ్యవస్థీకరణ ప్రాముఖ్యత, మూల్యాంకనంలో పారదర్శకత, మరియు డిజిటల్ వేదికల ద్వారా నిరంతర అభ్యాసం అవసరం అన్నారు . రేపటి తరాలను తీర్చిదిద్దే భవిష్యత్ గురువులు, తమ వృత్తిని విలువలతో నిండిన మహోన్నత సేవగా భావించి, సమకాలీన జ్ఞానంతో తమను తాము నిరంతరం సన్నద్ధం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా సుజాత, బీఈ డీ కళాశాలల ప్రిన్సిపాల్ లు అధ్యాపకులు పాల్గొన్నారు.

# రూ.20 లక్షల భీమా క్లెయిమ్ చెక్కు అందజేత

**కట్టంగూర్, మే 14, ప్రభాతవార్త,**



కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించడంలో భీమా పథకాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నా యని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ కే.శివకుమార్ అన్నారు. ప్రమాదాలు ఎప్పుడు ఎలా సంభవిస్తాయో ముందుగా చెప్ప లేవ ని, అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కుటుంబాలకు భీమా పథకాలు అండగా నిలుస్తాయని పేర్కొ న్నారు. బొల్లేపల్లిలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కట్టంగూర్ శాఖ ఆధ్వర్యంలో గురువారం గ్రామానికి చెందిన మృతుడు ఊట్కూరి వెంకన్న కుటుంబ సభ్యులకు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ జీపీఏఐ పథకం ద్వారా రూ.20 లక్షల మరణ భీమా క్లెయిమ్ చెక్కును నామినీ అయిన భార్య నాగమణికి అందజేశారు. శివకుమార్ మాట్లాడు తూ భీమా తీసుకోవడం ఖర్చు కాదని, కుటుంబ భవిష్యత్తుకు భరోసా కల్పించే పెట్టుబడి అని అన్నారు. ప్రతి ఒక్కరూ భీమా పథకాలలో చేరి తమ కుటుం బాన్ని ఆర్థికంగా రక్షించుకోవాలని సూచించారు. చీఫ్ మేనేజర్ దేవేందర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కట్టంగూర్ శాఖ మేనేజర్ జి. అశ్విన్ మాట్లాడుతూ ఖాతాదారులు 10 ఏళ్లుగా కేవైసీ అప్‌డేట్ చేయకుంటే, తక్షణమే రీకేవైసీ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా అనవసర మైన వడ్డీ భారాన్ని తప్పించుకోవ డానికి పంట రుణాలను సకాలంలో రెన్యూవల్ చేసుకోవాలని కోరారు. పిఎంజెజెబివై, పీఎం ఎస్బీఐ, ఏపీవై వంటి పథకాల్లో నమోదు చేసుకో వా లని సూచించారు. ఈ కార్యక్రమంలో స ర్పంచ్ వల్లపు వెంకట నారాయణరెడ్డి, గాదగోని రవి, ఎఫ్.ఐ.సి మహేష్, ఫీల్డ్ ఆఫీ సర్ అ ఖిల్, అకౌంటెంట్ స్నేహ, క్యాషియర్ అశోక్, అటెండర్ బొడ్డుపల్లి శంకరయ్య, పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడి అరెస్ట్‌కు డిమాండ్



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 14**

మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో నిందితుడు బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలని భీమ్ ఆర్మీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో ఎం ఆర్ ఓ ఎల్. వెంకటేశ్వర్ రావుకు భీమ్ ఆర్మీ నాయకులు సభ్యుల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి నాగరాజు మాట్లాడుతూ, నిందితుడు ఇప్పటికీ అరెస్ట్ కాకపోవడంపై ప్రశ్నిస్తూ, ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్లే బాధిత కుటుంబ వివరాలు బయటకు వచ్చాయని ఆరోపించారు. బాధిత బాలిక తల్లి, తమ కుటుంబ భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. పోక్సో కేసులో బాధితుల గోప్యత భంగం కావడం తీవ్రమైన విషయమని, కుటుంబానికి తక్షణ రక్షణ కల్పించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని భీమ్ ఆర్మీ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ రావణ్ మహారాజ్, భీమ్ ఆర్మీ నాయకులు చింత విక్రమ్, చింత సునీల్, పందుల రాకేష్, బాకీ చిన్న, ముప్పిడి కుమార్, బోడ రాఖీ, బోడ చందు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా పెద్ది ఫౌండేషన్

**కట్టంగూర్, మే 14, ప్రభాతవార్త,**



నిరుపేద కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవడమే పెద్ది ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహగౌడ్ పేర్కొన్నారు. గురువారం కట్టంగూర్ మండల కేంద్రంలో ఫౌండేషన్ తరపున బాధితులకు ఆర్థిక సహాయం అందజేశారు. కట్టంగూర్ మండల కేంద్రంలోని 3వ వార్డుకు చెందిన గోగు లింగయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న పెద్ది ఫౌండేషన్ బృందం మృతుని నివాసానికి చేరుకుని, ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఫౌండేషన్ తరపున రూ.5వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా బాలనర్సిహగౌడ్ మాట్లాడుతూ పేద ప్రజల కష్టాల్లో పాలుపంచు కుంటూ, వారికి చేతనైన సాయం అందించడమే మా ఫౌండేషన్ ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహగౌడ్, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీనివాస్ గౌడ్, మేడి ఈదయ్య, నాయకులు పోగుల నర్సింహా, శ్రీపాద రామకృష్ణ, బొల్లెదు యాదయ్య, అంతటి వెంకన్న, గోగు సైదులు, కుల పెద్ద బొల్లెదు నర్సింహా, జిల్లా యాదయ్య, గోగు శేఖర్, బొల్లెదు శివ పాల్గొని నివాళులర్పించారు.

# ప్రభుత్వ పాఠశాలలే దేశ ప్రగతికి పట్టుగొమ్మలు

**కట్టంగూర్, మే 14, ప్రభాతవార్త,**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యా వారోత్సవాలలో భాగంగా దుగినెవెల్లి గ్రామంలో గురువారం “బడిబాట” కార్యక్రమం ఉత్సా హంగా జరిగింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకటరమణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మల్లెబోయిన యాదయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులతో కలిసి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి, విద్యావశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరుణాదేవి, మిట్టపల్లి మురళయ్య, లలితాజ్యోతి, వెంకటరెడ్డి, వెంకటకృష్ణ, రాములు, సరిత, విమల కుమారి, వ్యాయామ ఉపాధ్యాయులు ఐతగోని సైదులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, గ్రామస్తులు చిత్రం లింగస్వామి, మల్లెబోయిన వెంకన్న పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలి

**చిట్యాల రూరల్, మే 14 (ప్రభాతవార్త):**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గురువారం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ శివారులో ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమైన కూలీలతో సమావేశమైన డీఈఓ, బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనతో పాటు ఆధునిక విద్యా సదుపాయాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజన పథకం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు విద్యార్థులకు అందుతున్నాయని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి



అధిక ఫీజులు చెల్లిస్తూ ఆర్థిక భారాన్ని మోసుకోవద్దని, ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన విద్య అందుతోందని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చడం ప్రభుత్వ విద్యా ప్రమాణాలకు నిదర్శనమని కొనియాడారు. అనంతరం పదో తరగతి పరీక్షల్లో జిల్లాలో రెండో స్థానంలో నిలిచిన విద్యార్థిని హెచ్చు శ్రీవిద్యతో పాటు 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో మరింత కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు సైదానాయక్, గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్, ఉపాధ్యాయులు భూపాల్‌రెడ్డి, బాలకృష్ణ, నహీముద్దీన్, ఆశ్రఫ్ అలీ, చంద్రశేఖర్, సాయిబాబ, అశోక్‌రెడ్డి, రఘు, అబ్దుల్ గఫార్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కోయలేని కాల్చితే పర్యావరణానికి హాని

**డిండి, మే 14, ప్రభాతవార్త,**

వరి కోయలను కాల్చితే నేలలోని సేంద్రీయ పదార్థాలు, పోషకాలు నశిస్తాయని, వరి కోతల అనంతరం కోయలను పొలాల్లో కాల్చడం, ఇలా చేయడం వలన భూసారం దెబ్బతినడంతో పాటు పర్యావరణానికి హానికరమని మండల వ్యవసాయ అధికారిని రెహానా తెలిపారు. కాల్చితే నష్టం.. వరి కోయలను కాల్చితే నేలలోని సేంద్రీయ పదార్థాలు, పోషకాలు నశిస్తాయని, నేలలో ఉండే వానపాములు, సూక్ష్మజీవులు చనిపోతాయని, వాయు కాలుష్యం పెరిగి కార్బన్ ఉద్గారాలు వాతావరణ మార్పులకు దారితీస్తాయన్నారు. వెలువడే పొగ వల్ల శ్వాస సమస్యలు, దగ్గు, కంటి మండడం, ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని,



అంతేకాకుండా పొలంలో గాలి ప్రసరణ, నీటి చొరబాటు తగ్గి తదుపరి పంట దిగుబడి పడిపోతుందని, భూమి గట్టిపడి నీరు నిల్వ సామర్థం తగ్గి, చేదుగా మారుతుందని తెలిపారు. కోతల తర్వాత వరి కోయలను కాల్చకుండా పొలం లోనే ఉంచాలని వ్యవసాయ శాఖ సూచించింది. స్ట్రా చాపర్ లేదా శ్రెడర్ యంత్రంతో అవశేషాలను చిన్న ముక్కలుగా చేయాలని, పొలంలో నీరు పెట్టి ట్రాక్టర్ రోటావేటర్‌తో 25 రోజుల్లో రెండుసార్లు దమ్ము చేస్తే వరి కాడలు పాడై పంటకు సేంద్రియ కార్బన్ అందుతుందని, తద్వారా వరి నాణ్యత మెరుగవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో రెహానా, ఏఈఓ వెంకటేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా మానవత్వం చాటుతున్న యువత

**డిండి, మే 14, ప్రభాతవార్త,**

కులమతాలు ఏవైనా.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే పరమావధి అనే ఉన్నత ఆశయం తో డిండి గ్రామంలోని 20 మంది యువకులు ఖిడిండి యువత చేయూతఖి అనే నినాదంతో ఒక సేవా బృందంగా ఏర్పడ్డారు. గ్రామంలో ఎవరు మరణించినా, ఆ కుటుంబానికి ఏదో ఒక రూపంలో అండగా నిలవాలన్న దృఢ సంకల్పంతో ఈ గ్రూపును ప్రారంభించారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా, ఇటీవల మరణించిన కూరాకుల రాముల మ్మ కుటుంబాన్ని ఈ బృందం సభ్యులు పరామర్శించారు. వారి కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, తక్షణ సాయంగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని



బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఆదర్శంగా నిలుస్తున్న యువ తసమాజంలో కుల, మత విభేదాలు పెరుగుతున్న ఈ రోజుల్లో, వాటన్నింటికీ అతీతంగా ఐక్యమత్యంతో ముందుకు సాగుతున్న ఈ 20 మంది యువకులను గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పున్న దినేష్, బాధమోని శ్రీనివాస్ గౌడ్, ఏటీ కృష్ణ, బిక్కుమాండ్ల రంగ య్యమాడిశెట్టి సత్యం, చింతపల్లి నరేష్, నుకం అంజి, మునగపాటి శ్రీనివాసులు, కొంపల్లి వేణుగోపాల్, అబ్దుల్ ఖయ్యూం గోల్డ్ రమేష్, దుబ్బ రవీందర్ రెడ్డి కోట్ర మధు, కటికర్ల లింగమయ్య, పున్న లక్ష్మణ్, పులిగిల్ల శ్రీపతిరావు, గుర్రం శేఖర్, బొల్లె శైలేష్, మహమ్మద్ గౌస్, శివశంకర్ (కరెంట్) తమ గ్రామంలో కష్టం వచ్చిన ప్రతి ఇంటికీ తామున్నామంటూ భరోసా కల్పిస్తున్న ఈ యువత చొరవ ఇతర గ్రామాల యువతకు సైతం మార్గదర్శకంగా నిలుస్తోంది.

# ఈత నేర్చుకోవడానికి వెళ్లి బాలుడు మృతి

**మునుగోడు, మే14, ప్రభాతవార్త:**

ఈతనేర్చుకోవడానికి వెళ్లి బాలుడు ప్రమాదవశాత్తు చెరువులో మునికి మృతి చెందిన సంఘటన మునుగోడు మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రవి తెలిపిన వివరాల ప్రకారం మునుగోడు మండలం పులిపలుపుల గ్రామానికి చెందిన కాయితా లక్ష్మయ్య కుమారుడు అఖిల్(13) అదే గ్రామానికి చెందిన అతని స్నేహితుడు అయిన గోలి గణేష్‌తో కలిసి గురువారం ఉదయం పులిపలుపుల గ్రామ శివారులో గల చెరువులో ఈత నేర్చుకోవడానికి వెళ్లాడు. అఖిల్ ఈత నేర్చుకునే క్రమంలో ప్రమాదవశాత్తు



చెరువులోని నీటిలో మునిగి ఈత రాకపోవడంతో చెరువు లోనే చనిపోయినాడు. ఇట్టి విషయంలో మృతుని తండ్రి లక్ష్మయ్య ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక పోయారు

## మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**డిండి, మే 14, ప్రభాతవార్త,**

ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు అవేదన చెందుతున్నారు అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం డిండి మండలం తవక్లపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక పోయారు అని అన్నారు. గన్ని బ్యాగులు ఇచ్చే పరిస్తితిలో ప్రభుత్వం లేదు అని అన్నారు. కేసీఆర్ ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదు అని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం



రైతుల నుండి తరుగు పేరిట 2 కేజీల వడ్లు కట్ చేస్తున్నారు అని వెంటనే ఆపాలని కోరారు. మిల్లర్లు 3కేజీలు కట్ చేస్తున్నారు అని ఆయన తెలిపారు. అధికారులు ఏం చేస్తున్నారు కొనుగోలు కేంద్రాల్లో తిరగాలి అని సూచించారు ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుంది అని అన్నారు. పాలన చేతకాకుంటే రేవంత్ రెడ్డి దిగిపోవాలి అని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన 7గ్యారంటీలు, 420హామీలు అమలు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణమే ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు, శితిదిళీ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు, సర్పంచ్ మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, రవీందర్ రావు, గొడుగు వెంకటయ్య, గిరమోని శ్రీను, రమావత తులసీరామ్, జంగయ్య, నాయకులు తదితరులు ఉన్నారు.

## మెకానిక్ షెడ్ నుంచి టవేరా వాహనం చోరీ

### బచ్చన్నపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

**బచ్చన్నపేట, మే 14 ప్రభాతవార్త :**

బచ్చన్నపేటలో మెకానిక్ షెడ్‌లో పార్క్ చేసిన టవేరా వాహనం చోరీకి గురైన ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం బచ్చన్నపేటకు చెందిన మంగళంపల్లి జగదీష్ స్థానికంగా మెకానిక్ షెడ్ నిర్వహిస్తున్నాడు. ఈ నెల 12వ తేదీ సాయంత్రం తన షెడ్‌లో టవేరా వాహనాన్ని పార్క్ చేశాడు. అనంతరం నిన్న రాత్రి వెళ్లి చూడగా వాహనం కనిపించకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు దానిని ఎత్తుకుపోయినట్లు గుర్తించాడు. దీంతో బాధితుడు గురువారం బచ్చన్నపేట పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన ఎస్ఐ శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడ్డ యువకుడు

**చర్ల, మే 14 ( ప్రభాతవార్త ) :**

మండల కేంద్రంలోని పద్మశాలి బజార్ కు చెందిన ఆడెపు వినయ్ (18) గురువారం మద్యాహ్నాం ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. చదువు పూర్తి చేసుకున్న వినయ్ గత కొంత కాలంగా తండ్రికి వ్యాపారంలో సహకరిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం మద్యాహ్నాం గదిలోకి వెళ్లిన వినయ్ ఆత్మహత్యకు పాల్పడంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.